

# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 188 | పేజీలు 11 | వెల 4/- | ఆదివారం 6 జూలై 2025




# నీటి యాత్ర ప్రారంభం



## - జలవనరులపై సీఎం చంద్రబాబు సమీక్ష

- జూలై 15న జీడిపల్లికి నీటి విడుదల
- పుంగనూరు - కుప్పం కాలువలకు జూలై 31 నాటికి నీళ్లు
- పోలవరం ఎడమ కాల్వ జూలైలోనే పూర్తి
- 2026 జూన్ నాటికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి
- గాలేరు నగరి ద్వారా కడపకు నీటి ప్రవాహం
- ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి ఆదేశాలు
- నీటి వినియోగంపై వాటర్ ఆడిట్ ఆవశ్యకం
- భూగర్భ జలాల పెంపుపై దృష్టి
- కాంట్రాక్టర్లకు కఠిన ఆదేశాలు

>>>2లో..

*రైతన్నల కళ్లలో కొత్త వెలుగు పోస్తూ, రాయలసీమ పంట పొలాలకు జలజీవం అందించే దిశగా సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. హంద్రీనీవా నుంచి కృష్ణా జలాల్ని జూలై 15న జీడిపల్లి రిజర్వాయర్ ద్వారా విడుదల చేసేందుకు సర్వం సిద్ధం చేస్తూ, సాగునీటి యుగాన్ని మళ్లీ తిరిగి తీసుకురావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం వేగంగా ముందుకెళ్తోంది.*

### సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్..

# రాజధాని పనులకు బలమైన ప్రణాళిక

- 20,494 ఎకరాల భూ సమీకరణకు సీఆర్డీఏ ఆమోదం
- అమరావతిలో 4 అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్లకు గ్రీన్ సిగ్నల్
- హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ అభివృద్ధికి ఆర్ఎఫ్‌పీ ఆహ్వానం
- కృష్ణానదిలో ఇసుక డీసిల్టేషన్‌కు రూ.286 కోట్ల వ్యయం
- సీబిఐ, ఫోరెన్సిక్ ల్యాబ్, కిమ్స్ ఆసుపత్రి, బ్యాంకులకు భూకేటాయింపులు
- అల్లూరి, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు సీఎం ఆదేశాలు
- సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

*అమరావతిలో కొత్త శకం మొదలు... భూసేకరణకు గ్రీన్ సిగ్నల్, అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్లు, హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్‌లు, చారిత్రక స్మారక చిహ్నాలతో రాజధానిని నూతన దిశగా నడిపించనున్న చంద్రబాబు సర్కార్!*



>>>3లో..

## నెల్లూరు వీధుల్లో నడిచిన ఆశ
# చదువుగా మారిన చిన్నారుల ఆకాంక్ష

- పాఠశాల ఎదుట భిక్షాటన... చదువు కోసం కష్టపడుతున్న చిన్నారులకు ఆశ కలిగిన ప్రభుత్వం
- చదువు కోసం కృషి చేసే ప్రతీ చిన్నారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది
- స్థానిక అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ ఆదేశం
- విద్య ద్వారా పేదరికం నుంచి బయటపడే మార్గం



**నెల్లూరు, జూలై 5(ఎల్లో సింగం):**


నెల్లూరు జిల్లా వీఆర్ స్కూలు వద్ద భావోద్వేగానికి గురిచేసే ఒక సంఘటన వెలుగులోకి వచ్చింది. ఇద్దరు చిన్నారులు పెంచలయ్య, వెంకటేశ్వర్లు - స్కూలు ఎదుట నిలబడి, "సార్ మాకు చదువు కావాలి.." అంటూ అధికారుల్ని వేడుకున్నారు. తాము పేదరికంలో చిక్కుకుని చదువుకోలేకపోతున్నామని, కనీసం ఒక అవకాశాన్ని ఇవ్వాలని వారు భిక్షాటన చేస్తూ కోరడం అందరినీ కదిలించింది. ఈ దృశ్యం రికార్డ్ కావడంతో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సంఘటనపై రాష్ట్ర విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించారు. ఆయన ట్విటర్ ద్వారా స్పందిస్తూ, "వీరి విద్యాభ్యాసానికి అవసరమైన అన్నీ ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించాను. చదువు కోసం అధికారుల్ని ఆశ్రయించిన ఈ చిన్నారుల దృఢ సంకల్పం నా మనసును కలిచివేసింది. పేదరికం నుంచి బయటపడటానికి విద్యే ప్రధాన మార్గం," అని పేర్కొన్నారు. మంత్రి సూచనల మేరకు, స్థానిక అధికార యంత్రాంగం ఇద్దరు పిల్లల విద్యాభ్యాసానికి అవసరమైన ఏర్పాట్లు వేగంగా చేపట్టింది. స్కూల్‌లో చేర్పించడంతో పాటు, పుస్తకాలు, యూనిఫాంలు, భవిష్యత్ ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించనుంది. చిన్నారుల తల్లిదండ్రులు కూడా మంత్రి లోకేష్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.




# నీటి యాత్ర ప్రారంభం

## జలవనరులపై సీఎం చంద్రబాబు సమీక్ష

- ❑ జూలై 15న జీడిపల్లికి నీటి విడుదల
- ❑ పుంగనూరు - కుప్పం కాలువలకు జూలై 31 నాటికి నీళ్లు
- ❑ జూలైలోనే పోలవరం ఎడమ కాల్వ పూర్తి
- ❑ 2026 జూన్ నాటికి వెలుగొండ ప్రాజెక్టు పూర్తి
- ❑ గాలేరు నగరి ద్వారా కడపకు నీటి ప్రవాహం
- ❑ ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు సీఎం ఆదేశాలు
- ❑ నీటి వినియోగంపై వాటర్ ఆడిట్ ఆవశ్యకం
- ❑ భూగర్భ జలాల పెంపుపై దృష్టి
- ❑ కాంట్రాక్టర్లకు కఠిన ఆదేశాలు







**అమరావతి, జూలై 5(ఎల్లో సింగం):**
రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమకు సాగునీరు ఇచ్చేందుకు ఏడాది కాలంగా చేపట్టిన చర్యలు సత్ఫలితాలిస్తున్నాయి. హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పనులకు ప్రభుత్వం రూ.3,890 కోట్లు మంజూరు చేసి పనులు మొదలు పెట్టింది. ఈ పనులపై సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి పురోగతిని తెలుసుకుంటున్నారు. ఈ నెల 15నుంచి హంద్రీనీవా సుజల స్రవంతి ఫేజ్-1 పనులు పూర్తి చేసి జీడిపల్లి రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం మేరకు 3,850 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నారు. దీని కోసం రెండు మూడు రోజుల ముందు పనులు పూర్తి చేసి జూలై 15న నీటిని విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. జీడిపల్లి నుంచి గొల్లపల్లి, మారాల, చెర్లోపల్లి రిజర్వాయర్లను ఈ నీటితో నింపాలని చెప్పారు. అలాగే ఫేజ్-2 కాలువ ద్వారా పుంగనూరు, కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు జూలై 31న నీటిని విడుదల చేయాలని సూచించారు. కాలువల విస్తరణ, లైనింగ్ పనులు పూర్తి చేయడం ద్వారా తొలిసారి సీమలోని వివిధ ప్రాంతాలకు సాగునీరు అందనుంది. జూలై 15న జీడిపల్లి రిజర్వాయర్‌కు నీరు విడుదల చేసి అక్కడనుంచి 15 రోజులపాటు పెన్నా ఆహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు నీటిని తరలించనున్నారు. హంద్రీనీవా కాలువల ద్వారా విడుదలయ్యే 3,850క్యూసెక్కుల నీటిని వినియోగించి రాయలసీమలోని అన్ని రిజర్వాయర్లు, చెరువులను నింపాలని సీఎం అధికారులను ఆదేశించారు. శనివారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి జలవనరులశాఖపై సమీక్ష చేశారు. హంద్రీనీవా సుజల స్రవంతి, పోలవరం ఎడమ కాలువ పనులు, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో నీటి మట్టాలు, నీటి నిర్వహణకు చేపడుతున్న చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు.

### అత్యుత్తమ నీటి నిర్వహణతో ప్రతి చుక్కా సద్వినియోగం

రాష్ట్రంలో అత్యుత్తమ స్థాయిలో నీటి నిర్వహణ చేపట్టి ప్రతి నీటిచుక్కనూ సద్వినియోగం చేసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. దీనికోసం పూర్తిస్థాయి ప్రణాళికతో ప్రభుత్వ శాఖలు, అధికారులు పని చేయాలని సూచించారు. ముఖ్యంగా భూగర్భ జలాల పెంపుపై మరింత శ్రద్ధ తీసుకోవాలని, ఈ అంశంలో ఇరిగేషన్ శాఖతోపాటు పంచాయతీ రాజ్ శాఖను కూడా భాగస్వామిని చేయాలని సీఎం సూచించారు.

### ఆశాజనకంగా నీటి ప్రవాహాలు

జలవనరుల శాఖపై సమీక్ష సందర్భంగా అధికారులు రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి లభ్యత, ప్రవాహాలపై సీఎంకు వివరించారు. ఒక్క కడప జిల్లా మినహా అన్ని జిల్లాల్లో సాధారణ వర్షపాతమే ఉందని.. రానున్న రోజుల్లో వర్షాలు ఆశాజనకంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో ప్రధాన రిజర్వాయర్లలో ప్రస్తుతం 419 టీఎంసీ మేర నీటి నిల్వలున్నాయని... గత ఏడాది ఇదే సమయంలో కేవలం 182 టీఎంసీ నీరు మాత్రమే ఉందని అధికారులు వివరించారు. గతంలో కంటే ఈ ఏడాది 236 టీఎంసీ నీరు అదనంగా అందుబాటులో ఉందని అధికారులు వివరించారు. రానున్న రోజుల్లో కురిసే వర్షాల కారణంగా సమృద్ధిగా అన్ని ప్రాజెక్టుల్లోకి నీరు వచ్చి చేరుతుందని... సమగ్ర నిర్వహణ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని సీఎం అన్నారు. వచ్చే ప్రవాహాలను హంద్రీనీవా, పోతిరెడ్డిపాడు ద్వారా సీమలో ప్రతి ప్రాంతానికీ తరలించి అన్ని రిజర్వాయర్లు నింపాలని సీఎం అన్నారు. పెన్నా బేసిన్‌లో సోమశిల, కండలేరు ప్రాజెక్టుల్లో నీటి నిల్వకు ఎక్కువ అవకాశం ఉందని... ప్రస్తుతం ఆ ఆయకట్టు రైతులకు అవసరమైన సాగునీరు ఇచ్చి, అనంతరం ప్రాజెక్టులను నింపాలన్నారు. అదేవిధంగా కడపకు నీళ్లు ఇచ్చే గాలేరు నగరి కెనాల్ పనులను కూడా త్వరలోనే ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. హంద్రీనీవా ఫేజ్ 2 కాలువ ద్వారా చిత్తూరు జిల్లాలోని చివరి ప్రాంతాలకూ నీరు ఇచ్చేందుకు వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిచాలని సీఎం ఆదేశించారు.

### ఈ నెలాఖరుకు పోలవరం ఎడమ కాలువ...

### 2026 జూన్‌కు వెలిగొండ

ప్రకాశం జిల్లాకు కీలకమైన వెలిగొండ ప్రాజెక్టు పనులను 2026 జూన్‌నాటికి పూర్తి చేయాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. దీనికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని సీఎం స్పష్టం చేశారు. అలాగే పోలవరం ఎడమ కాలువ పనులు వేగంపెంచి జూలై 31కి పూర్తి చేయాలన్నారు. అనకాపల్లికి వరకు నీరు తీసుకువెళ్లేందుకు అవసరమైన 7 ప్యాకేజీలు పూర్తి చేయాలని... ఇందులో ఎలాంటి మినహాయింపు లేదని సీఎం స్పష్టం చేశారు.

### ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై చర్చ

ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులను పట్టాలెక్కించి నిర్దేశించిన సమయంలోపు పూర్తి చెయ్యాలని సీఎం సూచించారు. తారకరామ తీర్థ ప్రాజెక్టును ఏడాదిలో పూర్తి చేయాలని, తోటపల్లి డిస్ట్రిబ్యూటరీ పనులు పూర్తి చేయాలన్నారు. వంశధార-నాగావళి అనుసంధానంలో పెండింగ్ పనులను పూర్తిచేయాలని సీఎం స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని వీటికి అనుసంధానించేలా ప్రణాళిక అమలు చేయాలన్నారు.

### వాటర్ ఆడిటింగ్

రాష్ట్రంలో కురిసే వర్షపాతం, నదుల నుంచి వచ్చే ఇన్ ఫ్లోస్, భూగర్భ జలాలు, సాగు, తాగునీరు, పరిశ్రమలకు అవసరమైన నీటిని లెక్కించి పక్కాగా వాటర్ ఆడిటింగ్ చేయాలని సీఎం సూచించారు. వాసార్ ల్యాబ్స్ ద్వారా నీటి ఆడిటింగ్ చేపట్టి... సమర్థ నీటి వినియోగం కోసం అవసరమైన ప్రణాళిక అమలు చేయాలన్నారు. పని చేయకుండా ఉన్న ఫిజియోమీటర్లు, వాటర్ లెవల్ తెలిపే సెన్సార్ సిస్టం, రెయిన్ గేజ్ స్టేషన్స్‌ను అందుబాటులోకి తేవాలన్నారు. దీనికి అవసరమైన నిధులు మంజూరుకు సీఎం అంగీకారం తెలిపారు. భూగర్భ జల మట్టాలను కనిష్టం 3 మీటర్లు, గరిష్టం 8 మీటర్లు లక్ష్యాన్ని సాధించేలా జలవనరుల శాఖ పని చేయాలని సీఎం అన్నారు. చీఫ్ ఇంజనీర్‌లు ప్రాజెక్టులు మాత్రమే తమ పరిధి అనుకోకుండా... ఆయా ప్రాంతాల్లో భూగర్భ జలాల పెంపులో కూడా భాగస్వాములు కావాలని సీఎం అన్నారు. పూడిక తీత, చెరువులు నింపడం, చెక్ డ్యాంల నిర్మాణం వంటి చర్యల ద్వారా భూగర్భ జలాలపెంపు లక్ష్యాన్ని సాధించాలని సిఎం సూచించారు. నీటి నిర్వహణను సక్రమంగా చేస్తే కరవు అనే పరిస్థితి ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. సమావేశానికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి రామానాయుడు, ఇరిగేషన్ శాఖ అధికారులు, వివిధ కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆకుల కృష్ణ కోరిక నెరవేర్చిన సీఎం చంద్రబాబు

*- క్యాన్సర్‌తో బాధపడుతున్న కార్యకర్తకు మాటల్లో మానసిక బలాన్నిచ్చిన సీఎం*



**అమరావతి, జూలై 5(ఎల్లో సింగం):**
క్యాన్సర్‌తో బాధపడుతోన్న పార్టీ కార్యకర్త అభిమతాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్చారు. తీవ్ర అనారోగ్యంతో ఉన్న ఆకుల కృష్ణతో చంద్రబాబు వీడియో కాల్ చేసి మాట్లాడారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం మోరంపూడి జంక్షన్‌కు చెందిన ఆకుల కృష్ణ మొదటినుంచీ టీడీపీ అభిమాని. చంద్రబాబు అంటే అమిత ఇష్టం. అయితే ఆయన ఇటీవల క్యాన్సర్ వ్యాధికి గురై బాధపడుతున్నారు. తన ఆరోగ్యం క్షీణిస్తుండడంతో చంద్రబాబుతో ఒక్కసారైనా మాట్లాడాలని ఆయన కోరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న సీఎం చంద్రబాబు శనివారం స్వయంగా ఆకుల కృష్ణకు వీడియో కాల్ చేసి మాట్లాడారు. ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని.. అన్ని విధాలా తాను అండగా ఉంటానని కృష్ణకు, ఆయన కుటుంబానికి ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. అత్యంత విషమంగా ఆరోగ్య పరిస్థితి ఉన్న కారణంగా సరిగా మాట్లాడలేని స్థితిలో ఉన్న కృష్ణ... స్వయంగా చంద్రబాబు ఫోన్ చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. తనకు ఇప్పుడు ఎంతో సంతృప్తిగా ఉందని అన్నారు.


## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

**మీరు పంపవలసినవి:**

1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com



# సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్..

# రాజధాని పనులకు బలమైన ప్రణాళిక

- 20,494 ఎకరాల భూ సమీకరణకు సీఆర్డీఏ ఆమోదం
- అమరావతిలో 4 అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్లకు గ్రీన్ సిగ్నల్
- హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ అభివృద్ధికి ఆర్ఎఫ్‌పీ ఆహ్వానం
- కృష్ణానదిలో ఇసుక డీసిల్టేషన్‌కు రూ.286 కోట్ల వ్యయం
- సీబిఐ, ఫోరెన్సిక్ ల్యాబ్, కిమ్స్ ఆసుపత్రి, బ్యాంకులకు భూకేటాయింపులు
- అల్లూరి, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు సీఎం ఆదేశాలు
- మంగళగిరి సమీపంలో నాలుగు లేన్ల ఆర్వోబీకి సీఆర్డీఏ అనుమతి
- సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



**అమరావతి, జూలై 5(ఎల్లో సింగం):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సమావేశమైన 50వ సీఆర్డీఏ అథారిటీ రాజధాని నిర్మాణానికి అవసరమైన కీలకమైన నిర్ణయాలను తీసుకుంది. మొత్తం ఏడు అంశాలకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశానికి పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సీఆర్డీఏ, ఏడీసీ, ఆర్థిక శాఖ, సీసీఎల్ఏకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాజధాని పరిధిలో మరో 20,494 ఎకరాల మేర భూ సమీకరణకు అథారిటీ ఆమోదం తెలిపింది. పలనాడు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠపురం, పెదమద్దూరు, యండ్రాయి, కార్లపూడిలేమల్లే, గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాల్లో ఈ భూ సమీకరణ చేసేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని ఇచ్చింది. రాజధానిలో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆర్ఎఫ్‌పీ పిలిచేందుకు ఆమోదాన్ని తెలిపింది. మందడం, రాయపూడి, పిచుకలపాలెంలలో ఫైనాన్స్, స్పోర్ట్స్ సిటీల్లోని దాదాపు 58 ఎకరాల్లో ఈ హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్ఎఫ్‌పిని ఆహ్వానించేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చింది. అలాగే అమరావతిలో నిర్మించే ఫైవ్ స్టార్ హొటళ్లకు సమీపంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం సీఆర్డీఏ చేసిన ప్రతిపాదనలకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలిపింది. మందడంలో వివాంతా, హిల్టన్ హొటల్స్, తుళ్లూరులో హయత్ రీజెన్సీ, లింగాయపాలెం నోవోటెల్ సమీపంలో ఈ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి 2.5 ఎకరాల చొప్పున కేటాయిస్తూ అథారిటీ నిర్ణయం తీసుకుంది. క్వాలిటీ బేస్డ్ సెలెక్షన్ ప్రాతిపదికన ఈ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి అథారిటీ ఆమోదం తెలియచేసింది.

### రాజధాని పనులకు కృష్ణా నది నుంచే ఇసుక

రాజధాని అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు కృష్ణానది నుంచే ఇసుకను డ్రెడ్జింగ్ చేసుకునేందుకు సీఆర్డీఏకి అనుమతి మంజూరు చేసింది. ప్రస్తుతం రాజధానిలో రూ.49,040 కోట్ల విలువైన పనులు జరుగుతున్న రీత్యా రానున్న రెండేళ్లలో వివిధ ప్రాజెక్టులకు 160 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని సీఆర్డీఏ అంచనా వేసింది. రాజధాని నిర్మాణానికి అవసరం అయ్యే ఇసుకను ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టింగ్ చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని జలవనరుల శాఖను సీఆర్డీఏ కోరింది. రెండేళ్ల పాటు రాజధాని ప్రాజెక్టులకు అవసరమైన ఇసుకను తవ్వుకునేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. ఇసుక డీసిల్టేషన్ ప్రక్రియకు రూ.286కోట్ల మేర వ్యయం కానున్నట్టు అథారిటీ సమావేశంలో అధికారులు తెలిపారు.

### రాజధానిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులు

అమరావతి రాజధానిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రుల సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలకు కూడా సీఆర్డీఏ అథారిటి ఆమోదాన్ని తెలిపింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కు 2 ఎకరాలు, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు 2 ఎకరాలు, స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు 5 ఎకరాలు, ఆంధ్రప్రదేశ్ కో ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్‌కు 0.495 ఎకరాలు, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీకి 12 ఎకరాలు, ఎంఎస్‌కే ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడెమీకి 12 ఎకరాలు కేటాయిస్తూ సీఆర్డీఏ అథారిటీ అమోదం ఇచ్చింది. అలాగే ఆదాయపు పన్ను శాఖకు 2 ఎకరాలు, ఏపీ గ్రామీణ బ్యాంక్‌కు 2 ఎకరాలు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 0.40 ఎకరాలు, ఎస్ఐబీకి 0.50 ఎకరాలు, బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్‌కు 0.50 ఎకరాలు, కిమ్స్ ఆస్పత్రి, మెడికల్ కళాశాలకు 25 ఎకరాలు, భారతీయ జనతా పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం 2 ఎకరాలను, బాసిల్ వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు 4 ఎకరాలను కేటాయించేందుకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని ఇచ్చింది. అలాగే గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, అంబికా గ్రూప్‌లకు గతంలో కేటాయించిన 1.40 ఎకరాలను రద్దు చేస్తూ అథారిటీ నిర్ణయం తీసుకుంది. రాజధాని ప్రాంతంలోని మంగళగిరి సమీపంలో ఈ-15 రహదారిపై నాలుగులేన్ల ఆర్వోబీ నిర్మాణానికి సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది.

### అమరావతిలో అల్లూరి, అమరజీవి స్మారక చిహ్నాలు

రాజధాని అమరావతిలో స్ఫూర్తినిచ్చేవారి స్మారక చిహ్నాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ మేరకు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలను ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులకు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల్లో నిర్మించే ఎకో పార్కులకూ మంచి పేర్లను పెట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొత్త ప్రాజెక్టుల కోసం అధికారులు ఎలాంటి బేషజాలు లేకుండా ప్రయత్నాలు చేయాలని సూచించారు. అమరావతి రాజధాని రాష్ట్ర ప్రజల సెంటిమెంట్ అని, గతంలో రాష్ట్ర సచివాలయం వేగంగా రికార్డు సమయంలో నిర్మించామని, అదే స్ఫూర్తితో పనులు పూర్తి చేయాలని అన్నారు. అమరావతిలో ఎయిర్ పోర్టు నిర్మాణం విషయంలో కేంద్రంతో సంప్రదింపులు చేయాలని అధికారులకు సీఎం సూచించారు. రాజధానిలో నిర్మించతలపెట్టిన ఏ ప్రాజెక్టూ ఆలస్యం కాకుండా చూడాలన్నారు. కొత్తగా వచ్చే ప్రాజెక్టులకు అనుమతులను వేగవంతంగా ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. నిర్మాణ పనులు సరిగ్గా చేయని సంస్థలకు నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని, గడువులోగా పూర్తి చేసేలా నిర్దేశించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

# ప్రజా శ్రేయస్సు కోరే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

## సూపరిపాలన తొలి అడుగు నాలుగవ రోజు కార్యక్రమంలో:రాష్ట జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**రంపచోడవరం జులై 5(ఎల్లో సింగం ప్రతినిధి):**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం మినుములూరు పంచాయతీ మినుములూరు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే,పాడేరు అసెంబ్లీ ఇంచార్జి గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్యతిధిగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని ఇంటింటికి తిరిగి పథకాలపై ప్రజలకు అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ సందర్బంగా గ్రామస్తులు ఉచిత గ్యాస్ పథకంలో లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ కాలేదని ప్రజలు విన్నవించారు దానిపై స్పందిస్తూ స్వయానా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ సంబంధిత గ్యాస్ గోడౌన్ ఏ.పి.ఓ తో ఫోన్ లో మాట్లాడగా లబ్ధిదారుల వేలిముద్రలు పడకపోవటం వల్ల డబ్బులు జమ కావటం లేదని వారం రోజులో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే మినుములూరు గ్రామం అభివృద్ధి జరిగిందని సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు జరిగాయని ప్రజల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన జీవన స్థితిని కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలుగుదేశం పార్టీ ప్రజల సంక్షేమం కోసం,ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. "సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు, పాలనలో జవాబుదారీతనం, పారదర్శకతను నిర్ధారించడమే కూటమి లక్ష్యమని అన్నారు. అనంతరం పాడేరు అసెంబ్లీ ఇంచార్జి గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలపై ప్రతి ఇంటిలోకి వెళ్లి గడపగడపకూ చంద్రబాబు నాయుడు సంకల్పాన్ని చాటి చెప్పాలన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ హయాంలో జరిగిన నష్టంతో పాటు ఏడాది కాలంలోనూ ప్రజలుమెచ్చిన పాలన అందించామని గణాంకాలతో అందించాలని వివరించారు. అత్యధిక కుటుంబాలకు మేలు చేకూర్చేలా తల్లికి వందనం కింద గతంలో ఒక్కరికే రూ.15 వేలు చెల్లిస్తే, ఇప్పుడు ఇద్దరికి మించి పిల్లలున్న వారందరికి రూ.30 నుంచి 60వేల వరకు తల్లి ఖాతాలో జమ చేసిన విషయానికి ప్రాధాన్యత వివరించాలన్నారు. పట్టణప్రాంతాల్లో చెత్తపన్ను రద్దు చేయడం, పేదల కోసం అన్నక్యాంటీన్లను ప్రారంభిం చడం, నెలవారీ పింఛన్‌ను రూ.నాలుగు వేలకు



పెంచడం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, మెగా డీఎస్సీ, ఒంటరి మహిళలకు పింఛన్లు, డ్వాక్రా సంఘాల్లో రుణ వితరణలో ప్రాధాన్యత వంటి అంశాలతో పాటు ఉచితగ్యాస్ పథకమే కాకుండా కొద్దిరోజుల వ్యవధిలోనే అన్నదాత సుఖీభవ కింద రైతులకు అండగా నిలవడం, ఆగస్టు నుంచి మహిళలందరికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించేందుకు అడుగులు వేస్తున్నామని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు మాజీ శాసన సభ్యులు పాడేరు ఇంచార్జి గిడ్డి ఈశ్వరి బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు శోభకోట సర్పంచ్ శశి భూషణ్ నాయుడు దారెలా సర్పంచ్ పాండు రంగ స్వామి క్లస్టర్ ఇంచార్జ్ త్రినాథ్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు జనసేన నాయకులు విశ్వేశ్వరరావు మాజీ సర్పంచ్ లు రామలింగం ప్రసాద్ బూత్ ఇంచార్జి కామరాజు అచ్చి బాబు కేఎస్ఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ రత్నం సీబిఎస్ఈలో ఘనంగా వనమహొత్సవం

## విద్యార్థుల్లో పర్యావరణపట్ల అవగాహన పెంచే లక్ష్యంతో మొక్కల నాటింపు, సేవ్ ట్రీస్ ర్యాలీ

**నెల్లూరు, జూల్కె 5(ఎల్లో సింగం):**

నగరంలోని వావిలేటుపాడులో ఉన్న నారాయణ స్ రత్నం సీబిఎస్ఈ పాఠశాలలో శనివారం వన మహొత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఏజీఎం రవివర్మ, ఆర్ఐ ఆదిశేషయ్య హాజరయ్యారు. అతిథులు విద్యార్థులకు మొక్కల ప్రాముఖ్యతను వివరించారు. మొక్కలు నాటి వాటిని క్రమంగా పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని సూచించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన పర్యావరణ సంబంధిత ప్రాజెక్టులను అతిథులు అభినందించారు. ఆ ప్రదర్శనలు ఆలోచనలకు దారితీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. "సేవ్ ట్రీస్.. సేవ్ ఎన్విరాన్మెంట్" అంటూ విద్యార్థులు నినాదాలు చేస్తూ స్కూల్ పరిసరాల్లో ర్యాలీ నిర్వహించారు. స్కూల్ ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటించి వాటిని ఎలా పరిరక్షించాలో వివరించారు. ఒక్కో విద్యార్థికి ఒక్కో మొక్కను అప్పగించి, వాటి సంరక్షణ



బాధ్యతను అప్పగించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత



**సీతంపేట జూలై 05(ఎల్లో సింగం)**

పాలకొండ చెక్ పోస్ట్ వద్ద అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుండగా శనివారం విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. ఓ వ్యాన్ లో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారు నే సమాచారం తో చెక్ పోస్ట్ వద్ద రేషన్ బియ్యం పట్టుకున్నారు. వ్యాన్ లో సుమారు 2,000 కేజీలు పైగా అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం ఉన్నట్లుగా విజిలెన్స్ అధికారులు గుర్తించారు. వీరఘట్టం నుంచి పాలకొండ మీదుగా ఒడిశాకు రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రేషన్ బియ్యం తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేయడంతో పాటు వ్యాన్ ను అధికారులు సీజ్ చేశారు

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

## ఉచిత అంబులెన్స్ సర్వీస్ ప్రారంభించిన నందిగామ సీఐ





**నందిగామ, జూల్కె 5(ఎల్లో సింగం):**

నందిగామ పట్టణ పరిధిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో "ఉచిత అంబులెన్స్ సేవ" ప్రారంభమైంది. ఈ సేవను ముఖ్య అతిథులుగా నందిగామ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వై.వి.యల్. నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ నాయుడు మాట్లాడుతూ.. ఆర్యవైశ్య కుటుంబాలకు అత్యవసర ఆరోగ్య పరిస్థితుల్లో తగిన రవాణా సదుపాయం కల్పించేందుకు ఈ సేవ ఎంతో ఉపయోగపడనుందని, ఈ సేవను నందిగామ రైతుపేటకు చెందిన కపిలవాయి మల్లికార్జునరావు.. ధనలక్ష్మి దంపతుల కుమారుడు, యూకేలో నివసిస్తున్న కపిలవాయి గంగాధర్ తన సొంత నిధులతో రూ.4 లక్షలు వెచ్చించి అందించారు. గంగాధర్ స్నేహితులు మాధవ్ కుమార్ బోయపాటి.. లత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఈ సేవను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. గంగాధర్ తమ మాతృభూమిపై ఉన్న మమకారాన్ని ఈ ఉదాహరణతో చాటారని పలువురు ప్రశంసలు కురిపించారు.ఈ కార్యక్రమంలో అంబులెన్స్ ప్రధాన ఆర్గన్కైజర్ పారేపల్లి సాయిబాబు మాట్లాడుతూ.. నందిగామ ఆర్యవైశ్య కుటుంబాలకు ఈ సేవ 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఏసీతో పాటు ఆక్సిజన్ సిలిండర్ ఉన్న ఈ అంబులెన్స్‌ను నామమాత్రపు రుసుముతో ఉపయోగించవచ్చని, అవసరమైన వారు 98490 48238 నంబరుకు కాల్ చేయాలని తెలిపారు.గాంధీ సెంటర్లో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో అనేకమంది ఆర్యవైశ్య, ఇతర సామాజిక ప్రముఖులు పాల్గొన్నారు. సేవను ప్రారంభించిన దాతలకు, ముఖ్య అతిథులకు శాలువాలు కప్పి సత్కరించారు. ప్రారంభ వేడుక సందర్భంగా బాణాసంచా కాల్చి, విచ్చేసిన వారికి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్ కమిటీ చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు షేక్ ఖాలిక్, మారం అమరయ్య, వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మహంకాళి కోటేశ్వరరావు, అంబులెన్స్ కో-కన్వీనర్ కందుకూరి మహేష్ కుమార్, వాసవి క్లబ్ అధ్యక్షుడు కొప్పు మురళీకృష్ణ, కెసిజిఎఫ్ అధ్యక్షుడు పులిపాటి వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షుడు మొరిశెట్టి కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ముమ్మనేని నాని రూ.10వేల సహాయం



**చల్లపల్లి::: జులై 5::ఎల్లో సింగం న్యూస్**

చల్లపల్లి నారాయణరావు నగర్ కు చెందిన పెయింటర్ పైడియ్య భార్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని నాని 10వేల రూపాయలు సహాయం అందించారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు చేతులమీదుగా బాధితురాలికి నగదు అందచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, టీడీపీ నేతలు వేముల హరికృష్ణ, పరిసే మౌళి, జన్ను అయ్యప్ప, మేడికొండ రవిబాబు, బెల్లంకొండ పోతురాజులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై బురద జల్లడం సరికాదు

## మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మిపై ధ్వజమెత్తిన రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్

**రంపచోడవరం జూలై 5 (ఎల్లో సంఘం ప్రతినిధి):** ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఈరోజు రంపచోడవరం లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి, వైసీపీ మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆరోపణలపై ఆమె ఖండించారు. ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో మనం చేసినటువంటి అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు మనం ఏవైతే మంచి చేసామో అవన్నీ కూడా మా నాయకులు అందరిని ఎమ్మెల్యేలు, ఎంపీలకు అందరికీ కూడా ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని తెలుగుదేశం ప్రభుత్వ పిలుపుతో సుపరిపాలన తో తొలి అడుగు అనే కార్యక్రమం లో భాగంగా రంపచోడవరం నియోజకవర్గం లో ఏ గ్రామానికి వెళ్లిన సరే ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని అన్నారు. అక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి పాలన ఇక్కడ నేను చేస్తున్న సేవలు, అభివృద్ధి సంక్షేమం నచ్చి ప్రజలు కూటమి పార్టీ నాయకులతో మేం ఏ గ్రామానికి వెళ్ళిన బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. దీనికి కారణం కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమమే అని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన ఒక్క ఏడాది కాలంలోనే కొన్ని కోట్ల ఐదు రూపాయలు తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశామని అన్నారు.



కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు వైసిపి పార్టీ వారు కుటుంబ ప్రభుత్వంపై బురద జల్లాలనే ఉద్దేశంతో మాట్లాడుతున్నారన్నారు. మాపై వైసిపి పార్టీ మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడిన మాటలకు ఖండిస్తూ కూటమి ప్రభుత్వం అయినా మేము ఎలక్షన్లో ఏదైతే సూపర్ సిక్స్ హామీలు ఇచ్చామో అవన్నీ కూడా ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం కింద ఒక విద్యార్థికి 15 వేల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. 3000 రూపాయలు ఉన్న పింఛన్ 4000 పెంచామని, ఆగస్టు నెల నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ పథకాలను కూడా కల్పించబోతున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి బాటలో నడుపుటకు నారా లోకేష్ గారు ఎంతగానో శ్రమిస్తూ ప్రపంచంలో ఉన్నటువంటి దిగ్గజ కంపెనీలను ఆంధ్రప్రదేశ్ కు రప్పిస్తున్నారని పేర్కొన్నారు. చేతగాని వైసిపి ప్రభుత్వ హయాంలో ఎన్నో పెద్ద పెద్ద కంపెనీలను రాష్ట్రం నుంచి తరిమికొట్టిన ఘనత వైసిపికి దక్కుతుందని అన్నారు. స్విగ్గి, జొమాటో డెలివరీ మాదిరిగా రంపచోడవరంలో వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబు మనిషిని చంపి డోర్ డెలివరీ చేస్తుంటారని గుర్తు చేశారు. ఇటువంటి వారు మంచిగా పాలిస్తున్నమనిషిని చంపి డోర్ డెలివరీ చేస్తుంటారని గుర్తు చేశారు. నాపై, కూటమి ప్రభుత్వంపై మాట్లాడటానికి అర్హత లేదని అన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో మీరు చేసిన తప్పిదాల వల్ల గిరిజన ప్రాంతంలో ఎంతోమంది ప్రజలకు సంక్షేమ పథకాలు అందటం లేదని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వారందరికీ ఒక్కొక్కటిగా సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇకనైనా కల్లబొల్లి మాటలు మాని ప్రజలకు ఎలా సేవ చేయాలో తెలుసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చిన్నం బాబూ రమేష్, మార్కెట్ యార్డు చైర్మన్ లోత లక్ష్మణరావు, తెలుగుదేశం మాజీ అధ్యక్షులు అడబాల బాపిరాజు, కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్, ఏఎంసి వైస్ చైర్మన్ సలాది బాపిరాజు, మాజీ చర్పంచ్ వై నిరంజనీదేవి, పండా బాబీ, చవలం బాపిరాజు, పి సురేష్, లావరాజు తదితర కూటమి పార్టీల నాయకులు ఉన్నారు.

## గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్కు మాజీ మంత్రి కొడాలి నాని



**గుడివాడ::: జులై 5::ఎల్లో సింగం న్యూస్** ముందస్తు బెయిల్ లో భాగంగా,కోర్టు షరతుల మేరకు స్టేషన్లో సంతకాలు చేసిన కొడాలి. ఇంటి వద్ద నుండి స్టేషన్ కు వచ్చి సంతకాలు చేసిన కొడాలి నాని.ఓ కేసులో కొడాలి నానికు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన గుడివాడ కోర్టు.అనంతరం స్వగృహానికి తిరిగి వెళ్ళిన మాజీ మంత్రి కొడాలి నాని. ఇంట్లో పార్టీ నాయకులతో పలు అంశాలపై మాట్లాడిన కొడాలి నాని. ఇంటి వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకుని కొడాలి నానితో సెల్ఫీలు దిగుతూ, తమ అభిమానాన్ని చాటుకున్న పార్టీ శ్రేణులు, అభిమానులు.

## అతిసారా, డెంగీ నియంత్రణ మన చేతుల్లోనే ఉంది





**వాయల్పాడు ఎల్లో సింగం న్యూస్** అతిసారా వ్యాధి మరియు డెంగీ జ్వరాల నియంత్రణ మన చేతుల్లోనే ఉంది అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. శనివారం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం లో భాగంగా ఎర్రగుంట్ల బావి గ్రామం లో డెంగీ వ్యతిరేక మాసం మరియు స్టాప్ డయేరియా కార్యక్రమాలు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ నిర్వహించడం జరిగింది. చేతుల శుభ్రత లోని దశలు మరియు ఓ. ఆర్. ఎస్ ద్రావణం తయారు చేసుకోవడం చేసి చూపించారు. పరిసరాలు పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత అని తెలిపారు. కిటికీలకు మెష్ కొట్టించుకోవాలని, పచ్చివేపాకు రోజు సాయంత్రం ఇళ్లలో పొగ వేసుకోవాలని, ఫ్రైడే డ్రై డే పాటించాలని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సి. హెచ్. ఓ. సౌజన్య, ఏ. ఎన్. ఎమ్. నిర్మల, మగ ఆరోగ్య కార్యకర్త వలి, ఆశా కార్యకర్తలు, టీచర్ వెంకటమ్మ, అంగన్వాడీ కార్యకర్త హేమలత తదితరులు పాల్గొన్నారు.

## నాగభూషణను సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే పీల గోవింద సత్యనారాయణ





**అనకాపల్లి: జూలై 05/(ఎల్లో సింగం)** మునగపాక గ్రామానికి చెందిన రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగ భూషణం ను అనకాపల్లి నియోజకవర్గం పరిశీలి కనుగా నియ మించారు. ఈ సందర్భంగా డొక్కా నాగభూషణం అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పరిశీలకునిగా నియమించబడ్డ నాగభూషణం అనకాపల్లి టిడిపి నేతలు సత్కరించారు. నాపై నమ్మకం ఉంచి పార్టీ – నియోజకవర్గ పరిశీలకులుగా ఇంటింటాతెలుగుదేశం కార్యక్రమం దిగ్విజయంగా జరగడానికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ దిగ్విజయంగా జరగడానికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, కాండ్రేగుల సత్యనారాయణ, బొలిశెట్టి శ్రీనివాసరావు టిడిపి నేతలు పాల్గొన్నారు

## చంద్రబాబు నాయుడు పాలనలో సంక్షేమ పథకాల వల్ల ప్రజలందరూ ఆనందంతో ఉన్నారు

### థాంక్యూ సీఎం, థాంక్యూ సీఎం, అని చెబుతున్న నందిగామ మండలం తక్కెళ్ళపాడు

**నందిగామ ఎల్లో సింగం** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం నందిగామ శాసనసభ్యులు గౌరవనీయురాలు సోదరి తంగిరాల సౌమ్య సూచన మేరకుఈరోజు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా 4. వ రోజు,నందిగామ నియోజకవర్గం నందిగామ మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో. ఇంటి,ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచిపెట్టి వారికి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను వివరించిన నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరకి వీరాస్వామిన్ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో ఇంటికి వెళ్లి వారితో మమేకమై ముచ్చటిస్తూ గత సంవత్సర కాలంలో గౌరవ ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు ఎన్నో



సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అవి ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయో తెలుసుకునేందుకు ఈ సుపరిపాలల్లో తొలి అడుగు కార్యక్రమం అని అందుకునే డోర్ టు డోర్ తిరుగుతున్నామని, ఇంకా రాబోయే రోజుల్లో ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు చేస్తారని ప్రజలకు వివరించారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి సజ్జ అజయ్, యూనిట్ ఇంచార్జ్, తక్కలపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు గరిమెడి సురేష్, మాజీ మండల ప్రాదేశకవర్గ సభ్యులు దోమలూరి రామచంద్రరావు,మార్కపుడి అప్పారావు, మార్కపుడి ప్రభుదాస్, మార్కాపుడి వెంకటేశ్వర్లు బూత్ కన్వీనర్స్ మార్కపుడి సంగయ్య, వేల్పుల ప్రభాకర్, మార్కపుడి అప్పారావు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల పునర్నిర్మాణానికి శిరీషదేవి ముందడుగు

**- స్వర్ణాంధ్ర విజన్ 2047 ద్వారా గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి లక్ష్యం**

**- మెడికల్ కాలేజీ, ఒకేషనల్ శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు**

**- పర్యాటక అభివృద్ధికి మద్ది గడ్డ, మారేడుమిల్లి వంటి ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి**

**- జీడి మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు, చేపల పెంపకం, చిరుధాన్యాల ప్రోత్సాహం**

**- ప్రతి శాఖ సమన్వయంతో అభివృద్ధి డేటా సేకరణ**

**- రంపచోడవరం నియోజకవర్గ శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి**





రంపచోడవరం జులై 5(ఎల్లో సింగం ప్రతినిధి)

:శనివారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి, రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ స్వర్ణాంధ్ర విజన్ 2047 ద్వారా అన్ని రంగాలలో గిరిజన ప్రాంత అభివృద్ధికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు వారు స్వర్ణాంధ్ర విజన్ 2047 ద్వారా ఈ ప్రాంత గిరిజనులు అభివృద్ధి చెందే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని ఆమె అన్నారు. రంపచోడవరం నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా ఎప్పటికప్పుడు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె అన్నారు. మన ఏజెన్సీ ప్రాంతంలో అడవి ఉత్పత్తులు అభివృద్ధి చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని 11 మండలాలలోని యువతి యువకులు ఎంబిబిఎస్ చదువుకునే విధంగా ఈ ప్రాంతంలోని మెడికల్ కాలేజీ,ఒకేషనల్ శిక్షణలు ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. రంపచోడవరం నియోజకవర్గం లోని పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ పరిధిలో అదేవిధంగా గుడిసె, మారేడుమిల్లి మండలంలోని పర్యాటక కేంద్రాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఆమె అన్నారు . మద్ది గడ్డ రిజర్వాయర్ ప్రాంతంలో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయుటకు కృషి చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. గిరిజన ఉత్పత్తులకు ప్రోత్సహించడం జరుగుతుందని అదేవిధంగా పచ్చళు ్ళ కొండ చీపుర్లు అభివృద్ధికి ప్రోత్సహించడం జరుగుతుందని ఆమె అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 నాటికి ఈ ప్రాంత అభివృద్ధికి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది బాగా పనిచేయాలని ఆమె అన్నారు. పాడి పరిశ్రమ పకృతి వ్యవసాయానికి అదేవిధంగా చిరుధాన్యాల పంటలకు ప్రోత్సహించడం జరుగుతుందని ఆమె అన్నారు. రంపచోడవరం నియోజకవర్గం 12 మండలాల్లోని చేపల పెంపకం అభివృద్ధికి ప్రోత్సహించడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ ఏజెన్సీ ప్రాంతంలోని జీడి మామిడి పిక్కల ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయుటకు అదేవిధంగా ఐటీడీఏ ద్వారా జీడి మామిడి పిక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్ కల్ప శ్రీ మాట్లాడుతూ 2047 విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దే విధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు యాక్షన్ ప్లాన్ ప్రకారం ఈ ప్రాంతం అభివృద్ధి చేసి డేటా సమర్పించాలని ఆమె అన్నారు. అగ్రికల్చరల్, ఉద్యానవన శాఖ , ఏపీ ఈపీడీసీఎల్, గృహ నిర్మాణ సంస్థ తదితర శాఖలు ఎప్పటికప్పుడు అభివృద్ధి చేసినవి రిక్వైర్మెంట్కు సంబంధించినవి నివేదికల సమర్పించాలని ఆమె అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయుచున్న పథకాలు ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసే విధంగా అన్ని శాఖలు పనిచేయాలని ఆమె అన్నారు. ఏజెన్సీలోని ఏ ఏ పంటలు పండించుచున్నది అదేవిధంగా ఏ పప్పులు పండించుచున్నది అదేవిధంగా మట్టి నమూనాలు టెస్టింగ్ చేయించాలని ఆమె అన్నారు. ఏమైనా సమస్యలు ఉన్న ఎడల మా దృష్టికి తీసుకురావాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిసిసి డైరెక్టర్ జి ఎస్ సునీత, పశుసంవర్ధక డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గాబ్రియల్, రవికుమార్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు సిహెచ కె చౌదరి, కె. సావిత్రి, డిప్యూటీ తాసిల్దార్ స్వామి, ఫారెస్ట్ రేంజ్ అధికారులు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శృంగవరపుకోట నియోజకవర్గం వేములాపల్లిలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ ప్రభుత్వం' కార్యక్రమం

**-అడుగడుగునా అభిమాన హారతులు..**

**- ప్రతి గడపలో వెల్లువెత్తిన ఆప్యాయత, అనురాగం...**

**- పెన్షన్ తీసుకుంటున్న అవ్వాతాతల కళ్లల్లో ఆనందం..**

**-కన్నబిడ్డల చదువుకు సహకరిస్తున్న తల్లుల వందనం..**

**-వేములాపల్లి గ్రామానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి బాటలో పరుగులు పట్టిస్తా - ఎమ్మెల్యే కోళ్ల**

**-ఏడాదిలో జరిగిన అభివృద్ధితో యువతలో పెరిగిన నమ్మకం - ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి**

**- ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట్లో ఆత్మీయ స్వాగతం - ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి**

**-దార్శనిక నేత, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పాలనపై ప్రజల్లో పెరిగిన నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యాలు - పరిశీలకులు దాడి రత్నాకర్**

**-శృంగవరపుకోట నియోజకవర్గం వేములాపల్లిలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ ప్రభుత్వం' కార్యక్రమంలో నా కళ్లతో చూసిన అద్భుతాలు - దాడి రత్నాకర్**



శృంగవరపుకోట:–

శృంగవరపుకోట:– ఎస్.కోట మండలం వేములాపల్లి గ్రామంలో వెలకట్టలేని ప్రేమాభిమానాల మధ్య సాగిన సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికీ ప్రభుత్వం' కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి ఏడాదిలో సాధించిన విజయాలు, అందించిన సంక్షేమ కార్యక్రమాలను వివరించిన ఎస్.కోట శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి మరియు నియోజకవర్గ పరిశీలకులు దాడి రత్నాకర్, డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ. దాడి రత్నాకర్ గారు మాట్లాడుతూ" నియోజకవర్గంలో 135 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని రాబోయే కాలంలో మరిన్ని నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు... కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని... త్వరలో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు కార్యక్రమాలను ప్రారంభించనున్నామని తెలిపారు... వేములాపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి గారితో కలిసి తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని శనివారం ఉదయం విస్తృతంగా నిర్వహించారు...ప్రతి ఒక్కరితో మమేకమవుతూ ఇంటింటికి వెళ్లి ప్రశ్నలను ఆప్యాయంగా పలకరించి, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు... ప్రజలు కొన్ని సమస్యలను ఎమ్మెల్యే గారికి విన్నపించుకోగా తక్షణమే అధికారులతో మాట్లాడి వారి సమస్యలను త్వరలోనే పరిష్కరించాలని కోరారు...జన జాతరలా సాగిన వేడుకలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ.. ప్రభుత్వంపై నమ్మకం, విశ్వాసం ఉంచిన ప్రజలకు నా హృదయ పూర్వక ధన్యవాదాలని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు...ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, సీనియర్ నాయకులు డోకుల అచ్చేం నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్

ప్రతి ఒక్కరికీ.. ప్రభుత్వంపై నమ్మకం, విశ్వాసం ఉంచిన ప్రజలకు నా హృదయ పూర్వక ధన్యవాదాలని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు...ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, సీనియర్ నాయకులు డోకుల అచ్చేం నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ ఇందుకూరి శ్రీనివాసరాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ తూర్పాటి ఆదిబాబు, ఎంపీటీసీలు మజ్జిదేవి, వాకాడ సింహాచలం, బొడ్డేటి ఆదిలక్ష్మి,సర్పంచ్ లగుడు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ లగుడు ఎర్నాయుడు, సర్పంచ్ ఆడారి మహేష్,సన్యాసి నాయుడు,బూత్ ఇంచార్జ్ శివ మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# త్వరలో రాంనగర్, నాయక్ నగర్ అండర్ పాస్ బ్రిడ్జిలు నిర్మిస్తాం

**- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి**

**- ఎంపీ అంబికాతో పాటు పెద్ద ఎత్తున పాల్గొన్న టీడీపీ నేతలు, కార్యకర్తలు**

**- సీఎం చంద్రబాబు స్ఫూర్తితో నా కుమార్తె అశ్రిత పీ4లో ముందుకొచ్చారు**

**- రాష్ట్రంలో ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా ఇచ్చిన హామీలు నెరవేర్చాం.. ఎంపీ అంబికా**





అనంతపురం

అనంతపురం నగరంలో ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్న రాంనగర్, మారుతి నగర్, నాయక్ నగర్ రైల్వే లైన్ల వద్ద అండర్ పాస్ బ్రిడ్జిలను నిర్మించబోతున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని మారుతీనగర్ లో నిర్వహించిన సుపరిపాలన తొడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మారుతి నగర్ ఫస్ట్ క్రాస్ లోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో పాటు టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్తూ ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. పథకాలని వివరిస్తూ ఇందులో మీకు ఏవి వచ్చాయి.. ఏవి రాలేదన్నది ఆరా తీశారు. దాదాపు అన్నిచోట్ల ప్రభుత్వ పని తీరుపై హర్ష వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ తొలి ఏడాదిలోని కీలకమైన హామీలన్నీ నెరవేర్చిన ప్రభుత్వమిది అన్నారు. అందుకే ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. పాఠశాల ప్రారంభం రోజే తల్లికి వందనం ఇచ్చారని.. మెగా డీఎస్సీ, ఉచిత సిలిండర్లు, అన్న క్యాంటీన్లు, పింఛన్ల పెంపు వంటివి చేశామన్నారు. తొలి ఏడాదిలో 9.50 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకురావడంతో పాటు 8.50 లక్షల ఉద్యోగాలు కూడా ఇచ్చామన్నారు. 2047కల్లా పేదరికం అన్నది లేకుండా చేయాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పీ4 కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమం పట్ల దగ్గుపాటి ఫౌండేషన్ ఫౌండర్, తన కుమార్తె అయిన దగ్గుపాటి అశ్రిత ఆకర్షితులై 25 కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ఈ 25 కుటుంబాల బాధ్యత దగ్గుపాటి ఫౌండేషన్ చూసుకుంటుందన్నారు. రాంనగర్, నాయక్ నగర్ లో రైల్వే లైన్ అండర్ పాస్ లేకపోవడం వల్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, త్వరలోనే వీటిని నిర్మించేందుకు భూమి పూజ జరుగుతుందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా ఇచ్చిన హామీలను నెరవేర్చామన్నారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, తమ ప్రభుత్వానికి మద్దతు చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ ఇంచార్జ్ గోళ్ళ సుధాకర్ నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, రాష్ట్ర కార్యదర్శి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ జె ఎల్ మురళీధర్, రాయల్ మురళి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిలు గడ్డం సుబ్రమణ్యం, డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, బొమ్మినేని శివ, టిడిపి నాయకులు సరిపుటి రమణ, డిష్ నాగరాజు, దలవాయి వెంకటనారాయణ, సుధాకర్ యాదవ్, సాకే లక్ష్మీనరసింహ, కుంచెపు వెంకటేష్, రాజా రావు, సాకే జయప్ప, కృష్ణకుమార్, ఫిరోజ్ అహ్మద్, మోహన్ కుమార్, సంగా తేజస్విని, నెట్టెం బాలకృష్ణ, మున్వర్, సరళ,వడ్డే భవాని, తాటి మధు, ఇస్మాయిల్, రూపనగుడి రవి రాయల్, ఈడీగ నాగభూషణం, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసే ఎమ్మెల్యే పై బురద జల్లడం సరికాదు

## దమ్ముంటే ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టి చూడండి - దేవీపట్నం టీడీపీ మండల కమిటీ

దేవీపట్నం జూలై 5 ( ఎల్లో సింగం ప్రతినిధి):

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో టీడీపీ నాయకులు విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ... నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.సుపరిపాలనకు తొలి సంవత్సరం పూర్తి చేసుకుని రెండో సంవత్సరం అడుగులు వేస్తూ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఇంటికి, ప్రతి గడప కు వెళ్తూ సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తుంటే మా ఎమ్మెల్యే పై విమర్శలా? హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడం తో మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారని చంద్రబాబు నాయకత్వం మీద ప్రజలకు విశ్వాసం నమ్మకం ఉంది కాబట్టే అఖండ మెజార్టీని ఇచ్చారనీ నియోజకవర్గంలో అభివృద్ధిని అడ్డుకోవడానికి సర్పంచులు ఎంపీటీసీలు, జడ్పీటీసీల తో మీరు చేస్తున్న కుటిల కుట్రను గౌరవ ఎమ్మెల్యే శ్రీమతి శిరీషదేవి విజయభాస్కర్ ఎత్తి చూపడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారనీ అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు మీరు ఏం చేశారని సూటిగా ప్రశ్నించారు.. మీ హయాంలో ప్రజలు అధికారులు భయభ్రాంతులకు లోనైతే నేడు ప్రజలు అధికారులు స్వేచ్ఛగా జీవిస్తున్నారన్నారు.అమ్మవడి పేరుతో ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమందికి ఇస్తామని మూడు సంవత్సరాలు మాత్రమే ఇచ్చి ఎగ్గొట్టిన చరిత్ర మీది,అది కుడా కుటుంభం లో ఒక్కరికి మాత్రమే ఇచ్చారనీ తెలియజేశారు. మా ప్రభుత్వంలో మొదటి సంవత్సరం లోనే ఎంత మంది ఉంటే అంతమందికి తల్లికి వందనం పేరుతో ఇవ్వడంతో జిర్ణించుకోలేక మీ నాయకుడి దగా కోరు విధానం కు మద్దతిస్తూ నాయకుడు ముందు ఏదో చేశామని చెప్పుకోవడం కోసం పనిచేసే మా ఎమ్మెల్యే పై బురద జల్లడం మీకు తగునా?ఆ సంగతిని పక్క పెట్టి కార్యకర్తలు జారిపోతుంటే వారిని కాపాడకోవడం కోసం పనిచేసే ప్రజల్లో ఉండే మా శిరీషమ్మ పై దిగజారుడు ఆరోపణ చేస్తే ప్రజలు ఊరుకునే పరిస్థితి లేదు, ప్రజలు మిమ్మల్ని కనీస ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు అది గుర్తుంచుకొని నియోజకవర్గంలో రాజకీయాలు చేయడం నేర్చుకోండి ప్రజల మద్దతు తెలుగుదేశం కే..ఉంది అని తెలియజేసారు.ఈ సమావేశంలో మండల కన్వీనర్ మరిశేట్ల వెంకటేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు,మాగపు బాబురావు,రాష్ట్ర ఎస్ సి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి గోళ్ళ చంటిబాబు,ఏఎంసీ డైరెక్టర్ జొన్నల రాంబాబు (నాని), కారం పోచమ్మ, అడబాల వీరభద్రరావు, పల్లపాటి నాగేశ్వరరావు, కీర్తి గంగరాజు, ఈరేటి బ్రహ్మాజీ, టైలర్ నాని, తంటపురెడ్డి వీరబాబు,కుంజం శివ, సామిరెడ్డి రామకృష్ణ, చల్లాబత్తుల వెంకట్రావు,జొన్నల రాంబాబు, జోగి వీర వెంకట్రావు,రాంబాబు తదితరులు పాల్గోన్నారు.



# యూరియా విక్రయాలను ఆపేస్తామని ప్రకటించిన డీలర్ల లైసెన్స్ లను తక్షణమే రద్దు చేయాలి

యూరియా విక్రయాలు లాభసాటిగా లేవన్న సాకుతో అమ్మకాలను నిలిపి వేస్తామని ప్రకటించిన డీలర్ల లైసెన్స్ లను తక్షణమే రద్దు చేయాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోదాడ, మునగాల మండలాల పరిధిలో ఉన్న ఎరువుల దుకాణాల్లో ఈ నెల 14వ తేదీ తరువాత యూరియా అమ్మకాలను నిలిపివేయాలని తీర్మానించినట్లు ఫర్టిలైజర్స్ అసోసియేషన్ పేరిట అన్ని దినపత్రికల్లో వార్త వచ్చినట్లు తెలిపారు. యూరియా అమ్మితే నష్టం వస్తున్నందున ఈ నిర్ణయం తీసుకొన్నట్లు అసోసియేషన్ ప్రకటించిందని చెప్పారు. డీలర్లు తమకు ఉన్న సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోవాల్సింది పోయి ఏకపక్షంగా యూరియా అమ్మకాలనే నిలిపేస్తామని ప్రకటించడం ప్రభుత్వాన్ని, రైతాంగాన్ని బ్లాక్ మెయిల్ చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఓపక్క సరిపోను యూరియా నిల్వలు లేవని వ్యవసాయశాఖమంత్రి, రైతాంగాన్ని బ్లాక్ మెయిల్ చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఓపక్క సరిపోను యూరియా నిల్వలు లేవని వ్యవసాయశాఖమంత్రి, మరోపక్క యూరియా అమ్మేది లేదని డీలర్లు ప్రకటించడం చూస్తుంటే వీరికి రైతాంగం అంటే ఎంత చులకన భావం ఉన్నదో ఇట్టే అర్థం చేసుకోవచ్చని విమర్శించారు. కుక్క కాటుకి చెప్పు దెబ్బలా ఈనెల 14 తరువాత యూరియా స్టాక్ పెట్టని, విక్రయించని వ్యాపారుల డీలర్ షిప్ లను తక్షణమే రద్దు చేసి, రైతాంగానికి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.

# సీనియర్ పాత్రికేయులు డాక్టర్ కంచర్ల రామయ్య సంస్మరణ కార్యక్రమంలో ప్రముఖులతో కలిసి పాల్గొన్న విక్కుర్తి



కందుకూరు :జులై 5:ఎల్లో సింగం న్యూస్

ప్రముఖ పాత్రికేయులు, ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ కంచర్ల రామయ్య సంస్మరణ కార్యక్రమంలో విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పలువురు ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు. కుప్పం తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య జూన్ 19వ తేదీన మరణించారు. శనివారం కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో రామయ్య సంస్మరణ సభను ఏర్పాటు చేశారు.చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి లతో పాటు పలువురు టిడిపి ముఖ్య నేతలతో కలిసి విక్కుర్తి శ్రీనివాస్, రామయ్య పెదకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విక్కుర్తి మాట్లాడుతూ, పాత్రికేయునిగా రామయ్య సేవలను కొనియాడారు. ఈనాడులో పనిచేస్తూ, ఈనాడు రామయ్యగా ప్రసిద్ధిగాంచిన కంచర్ల రామయ్య ఎన్నో ప్రజల సమస్యలను వెలుగులోనికి తెచ్చి, పరిష్కరించిన ఘనత రామయ్యకే దక్కుతుందన్నారు ఈ సందర్భంగా టిడిపి ముఖ్య నేతలతో కొద్దిసేపు ప్రస్తుత రాజకీయాల గురించి విక్కుర్తి చర్చించారు.

# శ్రీకాకుళంలో బదిలీపై వెళ్తున్న సచివాలయం అధికారులకు సన్మానం

## -కూటమి నేతలు, గ్రామస్థులు నుంచి వీడ్కోలు



ఘంటసాల -శ్రీకాకుళం:- జులై 5::ఎల్లో సింగం న్యూస్

కృష్ణాజిల్లా ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో బదిలీపై వెళ్తున్న సచివాలయం అధికారులు ఫణి, దయాన, పద్మా, ప్రతిమాల సేవలకు కృతజ్ఞతగా పంచాయతీ అవరణంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, జనసేన గ్రామ అధ్యక్షులు కొండవీటి నాని, కొండవీటి కోటి తదితరులు వారిని సన్మానించారు.

# మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం



రంపచోడవరం జూలై 5( ఎల్లో సింగం ప్రతినిధి):

నియోజవర్గ వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవం కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి గారు పాల్గొన్నారు.. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణ రావు, వైస్ ఛైర్మన్ సలాది బాపిరాజు, మరియు మెంబర్లుగా ఎన్నికైన ఆచంట శ్రీనివాసరావు, జయమ్మ, మాణిక్యం, రాంబాబు, సత్యనారాయణమ్మ, రామారావు, సాల్మన్ రాజు, శివ శంకర వరప్రసాద్, సత్యవతి, అమ్మాజీ, గీతాంజలి, రాంబాబు ల ప్రమాణస్వీకరణ తదనంతరం రంపచోడవరం నియోజకవర్గ శాసన సభ్యులు శిరీష దేవి గారు, మాజీ శాసనసభ్యులు చిన్నం బాబూ రమేష్ పార్టీ నాయకులు వారికి అభినందనలు తెలియజేశారు...

# కోటబొమ్మాళిలో సుపరిపాలనకు తొలి అడుగు

- పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలుగు రాష్ట్ర పాలన కొనసాగుతోంది -అచ్చెన్నాయుడు
- వర్షం లోనూ ప్రజల ఉత్సాహం, 'తొలి అడుగు' కార్యక్రమానికి విశేష స్పందన
- పింఛన్ పెంపు, తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణంపై ప్రజల సంతృప్తి-
-గత ప్రభుత్వ వైఫల్యాలపై గట్టిగా నిలబడిన మంత్రి
-విజనరీ నేత చంద్రబాబు నాయుడు
- ఎన్నికల హామీలను అమలు చేస్తూ ముందడుగు
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు





**కోటబొమ్మాళి, జూలై 5(ఎల్లో సింగం)**

తెలుగుదేశం ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సంద ర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు పేరిట శనివారం శ్రీకాకళం జిల్లా కోటబొమ్మాళి మండలం చిన్న బమ్మిడి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తెలుగుదేశం శ్రేణులు ఊరూ, వాడా ఇంటి ముంగిట వాలారు. ఏడాది పొడవునా ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించారు. ప్రజల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అవస రాలున్నాయని ఆరా తీశారు. అవి కూడా చేస్తామంటూ భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు.

### మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఘనస్వాగతం పలికిన నేతలు

టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండలం చిన్నబమ్మిడి తెలుగు దేశం నాయకులు ,స్థానికులు ఘనస్వాగతం పలికారు. మంత్రితో సహా మిగతా నేతలు తరలిరావడమే కాకుండా పేదల ఇళ్లకు వెళ్లి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛను పెంచి ఇవ్వడం సంతోషం గా ఉందని, మందులు ఇతరత్రా ఖర్చులకు ఇప్పుడు పరాయి వాళ్లను చేయిచాచి అడగాల్సిన పనిలేదని పలువురు వృద్దుల సంతృప్తి వ్యక్తం చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో వైఫల్యాలను ఒక్కొక్క టిగా తొలగిస్తూ మీరు మెచ్చే విధంగా పాలన చేస్తున్నామా? లేదా అంటూ స్థానికుల నుంచి గౌరవ మంత్రి వర్యులు మంత్రి సమాధానాలు రాబ ట్టారు. ప్రభుత్వపరంగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదవర్గాల కోసం ఆర్థిక వెసులుబాటు లేకపోయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని, ఇవికాక రాబోయే నెలరోజుల్లో మరిన్ని పథకాలు మీకు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మంత్రి వర్యలుతో పాటు నేతలు తమ ఇళ్లకు వచ్చి ఆప్యాయంగా పలకరించడం సంతృప్తికరంగా ఉందని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఏడాదిలో మార్పు చూపించారు. ఇప్పుడు స్వేచ్ఛగా ఉన్నాం. పింఛన్ దగ్గర నుంచి తల్లికి వంద నం వరకు అంతా బాగుంది.. . బస్సులో కూడా ఉచిత ప్రయాణం అంటున్నారు.. ఇంతకంటే సంతోషం ఏమీ ఉంటుంది అంటూ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. దీంతో నేతలు ఉబ్బి తబ్బిబయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీ నేత అని పేద వర్గాలను ఆదుకోవడమే ఆయన ప్రధాన లక్ష్యంగా పేర్కొంటూ ఏడాదిలో ప్రజలకు చేసిన మేలును ప్రజలకు వివరించేందుకు సుపరిపాలనతో తొలి అడుగు పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### వ ర్షం పడుతున్నా తొలి అడుగులో అడుగేసిన జనం

కోటబొమ్మాళి మండలం చిన్న బమ్మడి గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ అయ్యారు.వర్షం పడుతున్నా తొలి అడుగులో అడుగేసిన జనం...కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో సంతృప్తి చెందుతున్న ప్రజలు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో సంతృప్తి చెందుతున్న ప్రజలు గౌరమ మంత్రి వర్యులకు ప్రజలు అడు గడుగున నీరాజనం పడుతున్నారు. కార్యక్రమంలో తెలుగు దేశం ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు విర్తస్తూ..

గత ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ... వారి పాలనలో రాష్ట్రం లక్షల కోట్లు అప్పులు పాలైందని ప్రజలకు విరించిన మంత్ర వర్యులు..ప్రజల ఆకాంక్షలకు కూటమి ప్రభుత్వం పట్టం కడుతుందని తెలిపారు. ఏడాది పాలనతో ఇచ్చిన హామీలు అమలు చేశామని.

ఏడాదిలా చేసిన అభివృద్ధి వైకాపా నాయకులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఆర్థిక నేరగాళ్లు రాష్ట్రంలో ఉండకూడదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని అన్నివిధాలంగా నష్టం కలిగించారని ఆరోపించారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమయ్యారని అన్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేశారని అన్నారు. భావితరాల భవిష్యత్ కోసం నిరంతం శ్రమించే నాయకులు ముంఖ్య మంత్రి చంద్రబాబునాయుడు గారని అన్నారు.

---

## రంపచోడవరం నియోజకవర్గం నూతన అబ్జర్వర్ గా కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్

**పార్టీ మనుగడకి నిరంతరం కృషి చేస్తానని వెల్లడి**



**రంపచోడవరం జులై 5(ఎల్లో సింగం ప్రతినిధి)**

:తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమం విజయవంతానికి పార్టీ అధిష్టానం అన్ని చర్యలు తీసుకుంటుంది. అదే దిశగా రాష్ట్రంలోని నియోజకవర్గాల అబ్జర్వర్లను నియమిస్తూ కేంద్ర కార్యాలయం జాబితాలను విడుదల చేసింది.. ఈ జాబితాలో అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ గా కాకినాడ జిల్లా బిసి సెల్ జనరల్ సెక్రెటరీ కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ ను నియమిస్తున్నట్టు తెలిపింది. ఈ సందర్భంగా కొల్లుబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి ఆధ్వర్యంలో రంపచోడవరం నియోజకవర్గ అబ్జర్వర్ గా బాధ్యతలు స్వీకరించి తన విధులను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు.

## తిరుమల నగర్ లో సుపరిపాలనకు తొలి అడుగు

**ఉమ్మడి మంగళం పంచాయతీలో 4వ రోజు కొనసాగుతున్న సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పులివర్తి నాని**



**తిరుపతి రూరల్ మండలం జూలై 5/ఎల్లో సింగం**

ముందుగా మంగళం పంచాయతీకి విచ్చేసినఎమ్మెల్యే ఘనస్వాగతం పలికిన మహిళలునాయకులు కార్యకర్తలుపంచాయతీలో ఇంటింటికి వెళ్లి సుపరిపాలన తొలి అడుగు మరియు తిరుపతి రూరల్ మండలంలో చేసిన అభివృద్ధి పనుల కరపత్రాలను పంచుతూ వివరించిన ఎమ్మెల్యే సుపరిపాలన తొలి అడుగుకార్యక్రమంలోపంచాయతీలోని ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ పంచాయతీలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్న పంచాయతీలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే పంచాయతీలోని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని ప్రజలకుతెలియాజేశారుచంద్రగిరి నియోజకవర్గాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని ప్రజలకు తెలిపిన ఎమ్మెల్యే ఎన్నికలసమయంలో ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఒక్కటిని నెరవేస్తున్నామని ప్రజలకు తెలిపారురామచంద్రనగర్ లో రేషన్ సమస్య ఎక్కువగా ఉంది మహిళలు సమస్య ను నా దృష్టికి తెచ్చారు ఎమ్మెల్యేఅసంపూర్తిగా ఉన్న గుడిని పూర్తి అసంపూర్తిగా ఉన్న గుడిని పూర్తి చేయాలని ఎమ్మెల్యేనుకోరినమహిళలుచెన్నయగుంట చెరువును అభివృద్ధి చేస్తానని స్థానికులకు తెలిపిన ఎమ్మెల్యే పి4 విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశ పెట్టి పేదలను ఆదుకునే దిశగా ముందుగు వెళ్తున్నది అని ప్రజలకు తెలిపిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# దార్శనిక ప్రణాళికలతో స్వర్ణాంధ్ర సాకారానికి గట్టి పునాదులు

- శాఖలవారీగా వృద్ధికి అవకాశమున్న అంశాలతో జిల్లా, నియోజకవర్గ ప్రణాళికలు
- వనరులు, బలాలు, సవాళ్లు ఆధారంగా రూపకల్పన
- 2047 నాటికి రూ. 18.23 లక్షల కోట్ల జిల్లా స్థూల ఉత్పత్తి (జీడీడీపీ) లక్ష్యం
- పశు సంవర్ధక, ఉద్యాన, ఎంఎస్ఎంఈ, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి
- శూన్య పేదరికం నుంచి డీప్ టెక్ వరకు పది సూత్రాలకు ప్రాధాన్యం
- క్వాంటం వ్యాలీ అనుబంధ కార్యకలాపాలపైనా చొరవ
- జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, జిల్లా దార్శనిక ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్



విజయవాడ: ఎల్లో సింగం

వికసిత్ భారత్‌లో స్వర్ణాంధ్రకు కీలకభాగస్వామ్యం లక్ష్యంగా అందుబాటులో ఉన్న వనరులు, బలాలు, సవాళ్లు ఆధారంగా ఎన్‌టీఆర్ జిల్లా, నియోజకవర్గాల దార్శనిక కార్యాచరణ ప్రణాళికల ముసాయిదాలను తయారు చేశామని.. 2047 నాటికి రూ. 18.23 లక్షల కోట్ల జీడీడీపీని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, జిల్లా దార్శనిక కార్యాచరణ ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్ అన్నారు. శనివారం ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన జిల్లా, నియోజకవర్గ దార్శనిక ప్రణాళికలు, స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్‌పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం జరిగింది. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), గద్దె రామ్మోహన్, కొలికపూడి శ్రీనివాసరావు, బోండా ఉమామహేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్, కేడీసీసీ ఛైర్మన్ నెట్టెం రఘురామ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రణాళికపై కలెక్టర్ లక్ష్మీశ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వగా ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన ప్రణాళికలను ఆయా నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో వృద్ధికి అవకాశమున్న అంశాలు, కీలక ప్రగతి సూచికలు, పర్యాటక రంగ అభివృద్ధి, ఫుడ్ ప్రాసెసింగ్, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్‌పీవోలు), వ్యవసాయ యాంత్రీకరణ తదితరాలపై చర్చించి, ప్రణాళికల్లో చేర్చాల్సిన అంశాలపై దిశానిర్దేశం చేశారు. జిల్లాలో సగటున 18.5 శాతం ప్రణాళికల్లో చేర్చాల్సిన అంశాలపై దిశానిర్దేశం చేశారు. జిల్లాలో సగటున 18.5 శాతం వార్షిక వృద్ధి సాధనకు కార్యాచరణపై సూచనలు చేశారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ సుపరిపాలనలో కీలక అధ్యాయం పీ4 అని.. స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికల రూపకల్పన జరిగిందని.. వీటిని సరైన కార్యాచరణతో అమలుచేసేందుకు ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 2023-24లో జిల్లా తలసరి ఆదాయం రూ. 3,21,651 కాగా దీన్ని 2028-29 నాటికి రూ. 6,38,946కు, 2047-48 నాటికి రూ. 62,88,851కు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వివరించారు. నియోజకవర్గాల స్థూల ఉత్పత్తి, విలువ జోడింపులను పెంచడం ద్వారా జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని.. ఇది స్వర్ణాంధ్రకు దోహదపడుతుందన్న ఉద్దేశంతో ఎక్కడా లేని విధంగా నియోజకవర్గాల దార్శనిక ప్రణాళిక యూనిట్లను గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. స్వల్ప, మాధ్యమిక, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకోవడం జరిగిందని.. వాటిని చేరుకునేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, అభివృద్ధి ఆకాంక్షితులు సమన్వయంతో పనిచేయనున్నట్లు వివరించారు. పజాప్రతినిధులు, అధికారులు, అభివృద్ధి ఆకాంక్షితులు పనిచేయనున్నట్లు అభివృద్ధి పనిచేయనున్నట్లు వివరించారు. క్వాంటం వ్యాలీ అనుబంధ కార్యకలాపాలతో పాటు ఆధ్యాత్మిక, ఎకో, నదీ పర్యాటకంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసుకుంటూ, సద్వినియోగం చేసుకొని లక్ష్యాల సాధనకు కృషిచేయనున్నట్లు తెలిపారు. ఇది తొలి అడుగు మాత్రమేనని.. ప్రగతిపై నిరంతర మదింపు ప్రగతిపై నిరంతర మదింఎ ఉంటుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

### నైపుణ్యాభివృద్ధి కీలకం: ఎంపీ కేశినేని శివనాథ్

యువత సుస్థిర ఉపాధి అవకాశాలు పొందేందుకు నైపుణ్యాభివృద్ధి కీలకమని.. ఆటోనగర్‌లో ఆటోమొబైల్ నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చాలా ముఖ్యమని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. నగరంలో కొత్తగా వివిధ ప్రాంతాల్లో ఈట్ స్ట్రీట్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు దిశగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్నారు. పీఎం ఎఫ్ఎంఈ, పీఎం ప్రణమ్ వంటి వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగంద్వారావృద్ధిలక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. విజయవాడలో సేవారంగ అభివృద్ధికి పుష్కల అవకాశాలున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో సీపీవో వై.శ్రీలత, నియోజకవర్గాల దార్శనిక ప్రణాళిక యూనిట్ల ప్రత్యేక అధికారులు డి.చంద్రశేఖర్, డీఎంఎఫ్ విజయకుమారి, ఎ.రవీంద్రరావు. డా. ఎం.హనుమంతరావు, పి.బాలాజీకుమార్, జి.మహేశ్వరరావు, టి.వెంకట సతీష్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, విద్యారంగ నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు రోటరీ చేయూత నివ్వాలి

- రోటరీ ఛైర్మన్ లకు,సభ్యులకు సూచన
- రోటరీ క్లబ్ జిల్లా అధ్యక్షులు జె సి రాజు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పేదలకు నిస్సాయుల కు, పోషణ కష్టమైన కుటుంబాలకు,అనారోగ్య పీడితులకు రోటరీ సభ్యులు చే యూత నందించేలా ముందుకు రావాలని రోటరీ క్లబ్ జిల్లా అ ధ్యక్షులు జె సి రాజు సభ్యులకు సూచిం చారు.శనివారం స్థానిక రోటరీ కార్యాలయంలో క్లబ్ అధ్యక్షులు వారణాసి శ్రీహరి అధ్యక్షతన రోటరీ క్లబ్ సమావే శాన్ని నిర్వహించా రు.ఈ సమావేశంలో జె సి రాజు మాట్లాడు తూ రోటరీ క్లబ్ తరు పున పేద కుటుంబా లను గుర్తించి వారి జీవన స్థాయి పెంపొం దుంచేలా వారికి తక్ష ణ నిత్యావసరాలు సమకూర్చేలా రోటరీ సభ్యులు సేవా కార్య క్రమాలు చేపట్టాలని అన్నారు.తద్వారా రోటరీ సంస్థకు సమా జంలో తగిన గుర్తిం పును తీసుకు రావా లని తెలిపారు. పేదలకు సాయం అందించటం ప్రతి రోటరీ సభ్యులు బాధ్యతగా భావించా లన్నారు.రోటరీ పూర్వ అధ్యక్షులు సింద్రీ శ్రీనివాసన్ మా ట్లాడుతూ గడిచిన రోటరీ సంవత్సరం లో సుమారు 11 లక్ష ల 22 వేల రూపాయ ల వ్యయంతో 38 సా మాజిక ప్రాజెక్టులను, ఆరోగ్య శిబిరాలు, జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.రోటరీ పూర్వ కా ర్యదర్శి ప్రవీణ్ కుమా ర్ మాట్లాడుతూ రోటరీ ద్వారా కొన్ని కుటుంబాలకు పోష ణకు,వైద్యానికి ఆర్థి క చేయూతను అం దించామన్నారు. 2025- 26 రోటరీ సంవత్సరాన్ని యునైట్ ఫర్ గుడ్ అనే సందేశంతో సే వా కార్యక్రమాలు నిర్వహిస్తామని క్లబ్ అధ్యక్షులు శ్రీహరి, కార్యదర్శి శివకాంత్ అన్నారు.ఈ సమావే శంలో వివిధ విభాగా ల ఛైర్మెన్ లు, సభ్య లు పాల్గొన్నారు..

# లోక్ అదాలత్ లో 116 కేసులు రాజీ

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :-

జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 116 కేసులను ఇరువురి అంగీకారంతో రాజీ చేయడం జరిగిందని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదరరావు అన్నారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ మంచి మార్గదర్శిగా ఉపయోగపడుతుందన్నారు. సివిల్, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, సివిల్, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, ఇతర వివాదాలను పరిష్కరించడం శుభ పరిణామమని పేర్కొన్నారు. కక్షిదారులు రాజీ చేసుకోవడం వల్ల ఖర్చులు తగ్గుతాయని, మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగేకన్నా కేసులను సామరస్యం పరిష్కరించుకుని రాజీ చేసుకోవడమే ఉత్తమ మార్గమని తెలిపారు. కోర్టుకు ఎటువంటి ఫీజు చెల్లించకుండా, కేసులు రాజీ చేసుకోవచ్చని సూచించారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కారమైతే కోర్టుకు మొదట చెల్లించిన రుసుమును కక్షిదారులకు కోర్ట్ తిరిగి చెల్లిస్తుందన్నారు.లోక్ అదాలత్ లో బాధితులకు న్యాయం త్వరగా లభించే అవకాశం ఉంటుందన్నారు. లోక్ అదాలత్ లో సుమారు రూ: 18,24,808 విలువైన కేసులలో రాజీ చేయడం జరిగిందని వివరించారు.

అమలు దావాలు -16
చెక్ బౌన్స్ కేసులు - 03,
ఐ.పి.సి కేసులు 60,
మైంటెనెన్సు కేసు 1, డైవర్స్ కేస్ 1,
మోటారు ఆక్సిడెంట్ కేసులు 03, విలువ రూ:11,65,000,
సివిల్ దావాలు 04, విలువ రూ: 4,74,800,
ఎక్సైజ్ కేసులు - 28, విలువ రూ: 1,85,108,
ప్రిలిటిగేషన్ కేసులు -1,

ప్రిలిటిగేషన్ కేసులో ఆస్తి వివాదంలో కూతురు తల్లిపై వేసిన కేసులో కుమార్తెకు ఆరు ఎకరముల భూమిని తల్లి ద్వారా ఇప్పించడం జరిగిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జె.సౌమ్యా జాస్పిన్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. చంద్ర కుమార్, బార్ ప్రెసిడెంట్ ఎన్. శ్రీనివాస రావు లోక్ అదాలత్ సభ్యులు, అధిక సంఖ్యలో కాక్షిదారులు పాల్గొన్నారు.

# విద్యాపురోగతికి ప్రతి ఒక్కరూ శ్రమించాలి

## -పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు.వి



విజయవాడ, ఎల్లో సింగం ప్రతినిధి:-

పాఠశాల, విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు, అధికారులు ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు.వి అన్నారు. పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో శనివారం విజయవాడలో రాష్ట్ర స్థాయి విద్యా సమీక్ష నిర్వహించారు. ఆర్జేడీలు, అన్ని జిల్లాల డీఈఓలు, ఏపీసీలు, ఎంఈఓలు, ఏఎంఓలు, విద్యాశాఖ, సమగ్ర శిక్షలో వివిధ విభాగాల సీనియర్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు మెగా పిటిఎం 2.0 మార్గదర్శకాలను వివరిస్తూ.. మెగా పీటీఎం కేవలం ఒక సాధారణ సమావేశంలా కాకుండా, పాఠశాల-సముదాయ భాగస్వామ్యాన్ని పండుగలా జరుపుకోవాలన్నారు. అన్ని పాఠశాలల్లో, పిల్లల విద్యా పురోగతి గురించి తల్లిదండ్రులను చర్చల్లో చురుకుగా భాగస్వామ్యం చేయాలని, అలాగే పూర్వ విద్యార్థులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంఘ నాయకులను ఆహ్వానించాలని ఆయన అధికారులను ఆదేశించారు. "మెగా పీటీఎం అనేది మన సమ్మిళిత, పారదర్శక విద్య పట్ల మన నిబద్ధతకు ప్రతీక కావాలి" అని ఆయన అన్నారు.

# 10న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం

## జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్

బొబ్బిలి బ్యూరో ఎల్లోసింగం ప్రతినిధి:-

జిల్లాలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం జూలై 10న జరుగుతుందని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ప్రజా ప్రతినిధులు, పాఠశాల యాజమాన్య కమిటీలు, పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు, పూర్వ విద్యార్థులు తదితరులతో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం సన్నాహాలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు తదితర అన్ని మేనేజ్మెంట్ విద్యాసంస్థలు నిర్వహించాలన్నారు. జిల్లాలో 1787 విద్యా సంస్థలు ఉన్నాయని, అందులో 1,29,730 మంది విద్యార్థులు చదువుతున్నారని ఆయన చెప్పారు. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యాచరణ వివరాలు వెల్లడించారు. పాఠశాలలో చేపట్టిన కార్యకలాపాలు, విద్యార్థుల ప్రగతిని తెలియాలని, తల్లిదండ్రులను సంబంధిత విద్యార్థుల తరగతి గదుల్లో కూర్చోబెట్టాలని ఆయన చెప్పారు. విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డ్ ను వివరించడం



జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు భోజనం మరియు క్రీడలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, తల్లికి వందనం (తల్లి నుండి ఆశీర్వాదం తీసుకోవడం)తల్లికి వందనం (తల్లి నుండి ఆశీర్వాదం తీసుకోవడం) నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఉదయం 9 గంటలకు నుండి కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని ఆయన చెప్పారు. 11 వరకు విద్యార్థుల ప్రగతిని తెలియజేయడం, తల్లిదండ్రులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించడం జరగాలని అన్నారు. 11 గంటల నుండి సమావేశం నిర్వహించాలని ఆయన సూచించారు. సమావేశంలో అతిథులతో పాటు తల్లిదండ్రులు, పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు, పూర్వ విద్యార్థులు తదితరులతో మాట్లాడించి వారి అనుభవాలు తెలుసుకోవాలని సూచించినట్లు ఆయన చెప్పారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఫ్లెక్సీలో ఎవరి ఫోటోలు ఉండరాదని, ఈ మేరకు ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. ప్రజా ప్రతినిధులను సమావేశంలో పాల్గొనే విధంగా ఆహ్వానించాలని చెప్పారు. పెద్ద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున ప్రతి అంశానికి ప్రత్యేకంగా కమిటీలను ఏర్పాటు చేసుకొని తద్వారా సాఫీగా కార్యక్రమం నిర్వహణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో 2.20 కోట్ల మంది తల్లిదండ్రులు మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమంలో పాల్గొంటారని అంచనా ఉందని, ఇది ఒక ప్రపంచ రికార్డుగా ఏర్పడగలదని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి వై నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# అర్కా [ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్] రిసాట్స్‌లో కడుతున్న అక్రమ నిర్మాణాలు తక్షణమే కూల్చివేయాలి

- అర్కా( ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్) రిసాట్స్ లో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాల కడుతుంటే చోద్యం చూస్తున్న అధికారులు..
- గిరిజన చట్టాల్ని అతిక్రమించి టూరిజం పేరుతో అడ్డగోలుగా ఆక్రమించుకోవాలని చూస్తే ఆదివాసుల తిరుగుబాటు తప్పదు..
- అర్కా( ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్) రిసాట్స్ లో కడుతున్న అక్రమ నిర్మాణాల్ని తక్షణమే అధికారులు కూల్చేస్తారా..?
- ఆదివాసీ లతో అవి పడగొట్టి ఆ స్థలాన్ని ఆదివాసీల్ని ఆక్రమించుకో మంటారా..?
- గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి.సంతోష్ హెచ్చరిక

రంపచోడవరం జులై 5(ఎల్లో సింగం ప్రతినిధి):

గిరిజన చట్టాల్ని ఉల్లంగించి ఇష్టా రాజ్యంగా వ్యవహారిస్తూ 5,వ షెడ్యూల్ ప్రాంతంలో ఏపీ టూరిజం పేరుతో ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్)రిసాట్స్ లో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే రంపచోడవరంలో ఉన్నా అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని గిరిజన సంఘం రంపచోడవరం జిల్లా కార్యదర్శి పులి.సంతోష్ ఆరోపించారు. రంపచోడవరంలో ఉన్నా అధికారులు గిరిజన చట్టాల్ని కాపాడటం కోసం ఉన్నారా లేక అర్కా లాంటి వాళ్ళకి దోచిపెట్టటం కోసం ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు. రోడ్ల వెడల్పు పేరుతో చిరు వ్యాపారం చేసుకునే గిరిజనుల పాకల్ని కూల్చేసిన మీకు అర్కా( ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్)లో కడుతున్న అక్రమ నిర్మాణాలు ఎందుకు కనపడటం లేదని అర్కా వాడి మీద అధికారులు చర్యలు తీసుకోవడానికి ఎందుకు వెనకడుగేస్తున్నారని, వీటి మీద అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆయన



ఆరోపించారు. రంపచోడవరంలో ఐ టీ డి ఐ ఉన్నది నిజంగా ఆదివాసీల కోసమేనా..? అంటూ ఆయన హెద్దేవ చేశారు. మా చట్టం, మా హక్కులు కాపాడే అధికారులు మాత్రమే మాకు కావాలి తప్పా బినామీ పేరుతో నడుస్తున్న అర్కా లాంటి గిరిజనేతరులకి సపోర్ట్ గా మా హక్కుల్ని,మా చట్టాల్ని ఉల్లంగించి పని చేసే అధికారులు ఆదివాసీలకు అవసరం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా గిరిజన (1/70,పిసా)చట్టాల్ని గౌరవించి రంపచోడవరంఐ టీ డి ఐ అధికారులు తక్షణమే అర్కా( ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్) రిసాట్స్ లో కట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చి వెయ్యాలని లేని పక్షంలో %=ఒదీ% గెస్ట్ హౌస్ ప్రాంగణంలో ఉన్నా కాళీ స్థలాన్ని ఆదివాసీలు భూ అక్రమణ చెయ్యాల్సి వస్తుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి, సబ్ కలెక్టర్ కి ఆయన హెచ్చరిక చేశారు. తరువాత జరిగే పరిణామాలకు అధికారులే బాధ్యత వహించల్సి ఉంటదని ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి.సంతోష్ హెచ్చరించారు..

# సమస్త మానవాళి మనుగడ కోసం

## నీ ప్రాణాలను పన్నంగా పెట్టీ ఉద్యోగం చేస్తున్న- వీరుడా ఓ విలేకరి అందుకో మా అభినందనలు

యాదాద్రి జూలై 5/ఎల్లో సింగం

పెరుకపోయిన అంతుచిక్కని సామాజిక రుగ్మతలను పెన్నుతో నయం చేసిన సామాజిక వైద్యుడా ఓవిలేకరి అందుకో మా అభినందనలు

దోపిడి దౌర్జన్యాలను కలంతో అతంచేసిప్రజా మన్నలను పొందిన ధైర్యవంతుడా

ఓ విలేకరి అందుకో మా అభినందనలు మహిళలపై జరగుతున్న ప్రతీ సంఘటనలను కలంతో సమాజం ముందు వుంచుతు వీరనారీమణుల జీవిత చరిత్రను తెలుపుతూ



మహిళలో ధైర్యసాహసాలు నింపిన ఆత్మీయుడా


ఓవిలేకరి అందుకో మా అభినందనలుఅహర్నిశలు సమాజం కోసం కష్టపడేమీరు ఆయురారోగ్యాలతో పదికాలాల పాటు సంతోషంగాఉండాలని

మంచి రోజులు రావాలని కోరుకుంటూ

రచన మంజుల పత్తిపాటి.మాజీ డైరెక్టర్

ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లాతెలంగాణ రాష్ట్రం

# జూలై 15న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



తిరుమల జూలై 05/ఎల్లో సింగం

జూలై 16న శ్రీవారి ఆలయంలో ఆణివార ఆస్థానం రెండు రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దుజూలై 16న శ్రీవారి ఆలయంలో ఆణివార ఆస్థానం ఘనంగా జరగనుంది. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని జూలై 15న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఈ కారణంగా ఈ రెండు రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడమైనది. జూలై 14, 15వ తేదిల్లో ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవని తెలియజేయడమైనదిఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొన సహకరించవలసినదిగా భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేయడమైనది

# మాచర్ల పట్టణంలోని 18, 19, 20 వార్డులలో సుపరి పాలనలో తొలి అడుగు - ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో పాల్గొన్న మాచర్ల



మాచర్ల పట్టణంలోని 18, 19, 20 వార్డులలో సుపరి పాలనలో తొలి అడుగు - ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో పాల్గొన్న మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డిమాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు తదితరులు ఉన్నారు.

# ప్రతి శనివారం "అన్న ఎన్టీఆర్ కి "నివాళులు అర్పిచడం లో భాగంగా!



# జగన్నాథ్ రథ యాత్ర 2.0 మహోత్సవం

**-కానూరు భక్తుల పారవశ్యం**

**-భక్తి శ్రద్ధ ల తో రోడ్డంతా క్రిక్కిరిసిన జన సంద్రం.**

**-జగన్నాథ్ మందిర అధ్యక్షులు శ్రీమాన్ చక్రధారి దాస్ ప్రోత్సాహం**



విజయవాడ, ఎల్లోసింగం ప్రతినిధి:-

శ్రీ జగన్నాథ, బలదేవ, సుభద్ర మహారాణి వారు అలంకరించిన రథంపై ఆసీనులై ఉండగా కానూరు శ్రీ సాయి గీతా మందిరం వద్ద రథయాత్ర ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధులుగా సిద్దార కాలేజీ వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ పరుచూరి వెంకటేశ్వరావు, ప్రొఫెసర్ వెంకట రత్న ప్రసాద్ పాల్గొనగా, మందిర అధ్యక్షులు శ్రీమాన్ చక్రధారి దాస్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వరావు, వెంకట రత్న ప్రసాద్ లు మాట్లాడుతూ ఇస్కాన్ విజయవాడ ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ రథయాత్ర గత మూడు సంవత్సరాలుగా వైభవోపేతంగా నిర్వహిస్తున్నారని, మొన్న సితార గ్రౌండ్స్ వద్ద నిర్వహించగా లక్షలాదిమంది పాల్గొన్నారని, ఈరోజు కానూరు ప్రాంతంలో నిర్వహించటం, భక్తులు పారవశ్యంతో రథయాత్రలో పాల్గొనటం సంతోషాన్నిస్తుందని, అదృష్టంగా భావిస్తున్నానన్నారు. శ్రీల ప్రభుపాద్ అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘాన్ని స్థాపించి, ప్రాశ్చాత్య దేశాలకు, భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను, సనాతన ధర్మాన్ని ఇవ్వటానికి వచ్చానని చెప్పి, మన ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేశారని, కొనియాడారు. చక్రధారి దాస్ ప్రసంగిస్తూ జగన్నాథ్ రథయాత్రలో పండితుల నుండి పామరులవరకు సేవ చేసే అవకాశం ఉంటుందని, శ్రీల ప్రభుపాద్ అవకాశం కల్పించారన్నారు. ఎవరైతే రథం లాగుతారో వారంతా ప్రభు పాద మెర్సీ వలన ధామం వెళ్ళే అవకాశం ఉంటుందని, ఆ ప్రాంతం అంతా సుభిక్షం ఉంటుందన్నారు. ముందుగా గౌరాంగి, హర్షిని, సహర్ష సాంప్రదాయ భరతనాట్య నృత్యాలను ప్రదర్శించారు.

శనివారం కానూరులో శ్రీ సాయి గీత మందిరం నుంచి శ్రీ జగన్నాథ స్వామి రథ యాత్ర ప్రారంభమై పంట కాలువ రోడ్డు మీదుగా, నాగార్జున హాస్పిటల్స్, నెక్స్ట్ జెన్ పబ్లిక్ స్కూల్, ఆటోనగర్ 100 అడుగుల రోడ్డు , బందర్ రోడ్డు మీదుగా ఆటోనగర్ బస్టాండ్ ఎదురుగా ఉన్న శ్రీ సాయి బాబా కళ్యాణ మండపం వద్దకు చేరుకుంది. వేలాది మంది పుర జనులు ఈ రథ యాత్ర లొ భక్తి శ్రద్ధ ల తొ ఎంతో ఉత్సాహం గా పాల్గొన్నారు. ఆద్యంతం రథ యాత్ర హరినామ సంకీర్తనలతో, కోలాటం, భక్తుల నృత్యాలతో, భక్తులకు ప్రసాదాల పంపిణీలతో వైభవోపేతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో బలరాం గోవిందా దాస్, వ్రజథామ్ దాస్, శ్రీకాంత్ నరసింహ దాస్, శ్యామ్ సుందర్ అచ్యుత దాస్, బ్రహ్మచారుల బృందం, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మామిడి ప్రాసింగ్ యూనిట్లు కి అన్ని విధాలుగా మద్దతు ఇవ్వటానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం

**-మామిడి ప్రాసింగ్ యూనిట్లు మామిడి పండ్లు కనీస ధర కు రైతుల వద్ద కొనుగోలు చేయాలి**

**-రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ : చిరంజీవి చౌదరి**

**-మామిడికాయ రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది**

**-మామిడి రైతులు- పల్ప్ పరిశ్రమ కలిసి పనిచేయాలి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



చిత్తూరు, ఎల్లోసింగం ప్రతినిధి:-

చిత్తూరు, మామిడి ప్రాసింగ్ యూనిట్లు మామిడి పండ్లు కనీస ధర కు రైతుల వద్ద కొనుగోలు చేయాలిఅని రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ చిరంజీవి చౌదరి పేర్కొన్నారు శనివారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు చిత్తూరు ఉమ్మడి జిల్లాలో మామిడికాయ గుజ్జు పరిశ్రమ యాజమాన్యంతో సమావేశం, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, ఎండి శేఖర్ బాబు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ మామిడికాయ రైతులను ఆదుకోవడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వచ్చే బడ్జెట్లో మ్యాంగో బోర్డు మ్యాంగో బోర్డు చిత్తూరు నందు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదికలు అందజేయడం జరిగిందని తెలిపారు. పల్ప్ ప్రాసెసింగ్ లో 8 కోట్లు బకాయిలు విడుదల చేయడానికి ప్రభుత్వం పరిశీలనలో ఉన్నదని తెలిపారుప్రాసెసింగ్ యూనిట్లు కి కూడా మామిడి ప్రాసింగ్ ఉత్పత్తుల పై కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న జీఎస్టీ రద్దు చేయాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే లేఖ రాశారు.

మామిడి రైతులు, ప్రాసెసింగ్ యూనిట్లు యజమానుల సమస్యలు శాశ్వతంగా పరిష్కారం చూపేందు కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చాలా గట్టిగా పని చేస్తున్నారు.ప్రభుత్వం చేపట్టిన మామిడి రైతుల సమస్యల సంక్షోభ నివారణ కు మామిడి ప్రాసింగ్ యూనిట్లు యజమానులు ముందుకు రావాలి. మామిడి ప్రాసింగ్ ఉత్పత్తుల ను పెద్ద పెద్ద ఫంక్షన్లో, ఇతర కార్యక్రమాల్లో కొని పంపిణీ చేసేలా ప్రాసెసింగ్ యూనిట్లు యజమానులు తమ మార్కెట్ల విస్తరణ వైపు దృష్టి సారించాలి.మీ సమస్యలు పరిష్కారం కొరకు ఏ సమయంలోఎప్పుడూ కావాలన్న జోక్యం చేసుకుని ప్రాసెసింగ్ యూనిట్లు కి మద్దతు సాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తెలిపారు అంతకుమునుపు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఇప్పటి వరకూ 1.15 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోలు జరిగిందని ఇంకా 1.70 లక్షల మెట్రిక్ టన్నుల వరకూ ఉత్పత్తి ఇంకా రావాల్సి ఉందని తెలిపారు.కంపెనీల యాజమాన్యులు మాట్లాడుతూ మ్యాంగో పల్ప్ పై విధిస్తున్న జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించేలా అధికారులు కృషి చేయాలని, మద్యాహ్న భోజనం పథకంలో భాగంగా విద్యార్థులకు మూడు రోజుల పాటు మ్యాంగో జ్యూస్, పవిత్ర దేవాలయాలలో, భక్తులకు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని పరిశ్రమల ప్రతినిధులు సమావేశంలో దృష్టికి తీసుకువచ్చారు. అయితే విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పోషకాహారంగా గుడ్డును అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ అంశంపై అధ్యయనం చేసి తదుపరి ఆలోచన చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సెక్రటరీ శ్రీ చిరంజీవి చౌదరి గారితో కలిసి, జిల్లా కలెక్టర్ శ్రీ సుమిత్ కుమార్ గారు జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో మ్యాంగో ప్రాసెసింగ్ యూనిట్ల యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యార్థి, ఎం.డి.శేఖర్, డి.డి. హార్టికల్చర్ మధుసూదన్ రెడ్డి, ఫుడ్ అండ్ ఇన్స్, సిద్ధార్థ ఆగ్రో, సువేరా, మంజునాథ, ఎఫ్ %–% శ్రీ, సన్ గోల్డ్, జైన్, టోపో ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఆర్ ఎం ఎన్ ఫుడ్ ప్రొడక్ట్స్, నేచుర ఫుడ్స్, గళ్ళ ఫుడ్స్, జయ భారతి, వివిధ గుజ్జు పరిశ్రమల కంపెనీలు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అధికంగా లోడ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోండి: జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి



రాజమహేంద్రవరం,ఎల్లోసింగం ప్రతినిధి:-

రాజమహేంద్రవరం, పరిమితికి మించి ఇసుకను అధికంగా లోడ్ చేస్తున్న వాహనదారులపై కఠిన చర్యలు చేపట్టాలని, వాహనాలను సీజ్ చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఇసుక అంశం పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ%ొ% తాళ్లపూడి, ప్రక్కిలంక, వేగేశ్వరపురం పూడికతీత చేసే రీచ్ వద్ద వాహనాలలో ఇసుకను అధికంగా లోడ్ చేస్తున్నట్లు ఫిర్యాదులు అందాయన్నారు. ఈ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిఘా వ్యవస్థ పెంచాలని అధికారులను ఆదేశించారు. నిబంధనలు పాటించని పూడికతీత రీచ్ ల ఏజెన్సీస్ ల లైసెన్సును రద్దు చేయాలన్నారు. జిల్లా అంతటా బృందాలను పంపించాలని, ఉల్లంఘనలకు పాల్పడుతున్న ఏజెన్సీ లపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. వాహనాల లోడింగ్, రహదారిపై పడిన ఇసుక తొలగింపు ఏజెన్సీ లదే భాధ్యత , ఈ అంశాల పర్యవేక్షణ బాధ్యతను ఆయా మండల స్థాయి అధికారులకు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేయాలనీ అధికారుల్ని కలెక్టర్ ఆదేశించారు. ఇసుక నింపిన వాహనాలను టార్పాలిన్ తో తప్పక కప్పి ఉంచాలని, వాహన సామర్థ్యానికి మించి లోడ్ చేయరాదని, రహదారిపై పడిన ఇసుకను అదే రోజు సాయంత్రం లోపు తొలగించాల్సిన బాధ్యత ఏజెన్సీ పై ఉందని చెప్పారు. ఇసుక తొలగింపుకు, ముందు తొలగించిన తర్వాత తీసిన ఫోటోలను ఏజెన్సీలు జిల్లా యంత్రాంగానికి సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఈ నిబంధనలు పాటించని ఏజెన్సీల ఆథరైజేషన్ ను ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా రద్దు చేస్తామని చెప్పారు. ప్రతి ఏజెన్సీ జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను పాటించాలన్నారు. జిల్లాలో జూన్ 1 నుంచి అక్టోబర్ 15 వరకు ఇసుక తవ్వకాలపై నిషేధం ఉందని చెప్పారు. ఈ సమావేశం లో జిల్లా మైనింగ్ అధికారి ఎం. ఫణి భూషణ్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి ఆర్.సురేష్ కుమార్ లు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయానికి ఎంపీ వేమిరెడ్డి వెయ్యి కేజీల బియ్యం వితరణ



నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఉదయ గిరిలోని శ్రీ గణేష్ దత్తసాయి మందిరంలో ఈ నెల 10న నిర్వహించనున్న గురు పౌర్ణమి వేడుకలకు వెయ్యి కేజీల బియ్యం వితరణగా అందజేశారు. శనివారం ఈ మేరకు విపిఆర్ బృందం బియ్యాన్ని సదరు ఆలయానికి అందించారు. ఉదయగిరి బిసి కాలనీలో మహిళలంతా సొంత నిధులతో ఆలయాన్ని నిర్మించుకున్నామని, 10న గురుపౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నామని, ఎంపీకి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారికి ఆహ్వానం పలికారు. ఈ నేపథ్యంతో ఎంపీ వేమిరెడ్డి గారు తనవంతుగా 1000 కేజీ బియ్యం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట మేరకు శనివారం బియ్యాన్ని ఉదయగిరిలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఎంపీ వేమిరెడ్డి దాతృత్వంపై కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు అన్నదానం కోసం బియ్యం ఎంతో ఉపయోగపడతాయని వారు తెలిపారు. శిర్డీసాయి బాబా ఆశీసులు వేమిరెడ్డి దంపతులపై మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బయ్యన్న, రియాజ్, నలుపోగు రాజా, బొజ్జా నరసింహులు, నాగయ్య, పెద్ద వెంకటయ్య, నాగయ్య, కమిటీ సభ్యులు రాజేశ్వరి, నిరూప, రాజేశ్వరి, రామకృష్ణారెడ్డి, వాణి, మల్లేశ్వరి, పద్మావతి తదితరులు ఉన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in